VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A, New Zealand)
:1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
:91(40) 27628104, 27674007
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com
AAERI MEMBER QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 332, పేజీలు - 08
సోమవారం, మార్చి 18, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## భారత పౌరులుగా పాకిస్తానీలు

- పాక్ నుంచి వచ్చిన హిందూ శరణార్థులకు పౌరసత్వం
- అహ్మదాబాద్ క్యాంపులో 18 మందికి అందజేత
- ఇప్పటి వరకూ 1,167 మందికి పౌరసత్వం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి రావడంతో గుజరాత్‌లో పాకిస్థాన్‌కు చెందిన 18 మంది శరణార్థులకు భారత పౌరసత్వం లభించింది. అహ్మద్‌బాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యాంపునకు హాజరైన గుజరాత్ హోం సహాయ మంత్రి హర్ష్ సంఘవి వారికి పౌరసత్వం ప్రదానం చేశారు. 2016, 2018 గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం పాక్, అఫ్గన్, బంగ్లాదేశ్ మైనారిటీలకు భారత పౌరసత్వాన్ని మంజూరు చేయడానికి గుజరాత్‌లోని అహ్మదాబాద్, గాంధీనగర్, 6లో

# కవిత అరెస్ట్ ఎఫెక్ట్

## తెలంగాణ రాజకీయాలపై ఉంటుందా.?

### బీఆర్ఎస్‌కు సానుభూతి ఓట్లు వస్తాయా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్ట్ చేస్తారని ఎవరూ ఊహించలేదు. ఢిల్లీ నుంచి పది మంది ఈడీ అధికారుల బృందం హైదరాబాద్‌లోని కవిత ఇంటికి వచ్చిన తర్వాతనే విషయం వెలుగులోకి వచ్చింది. సోదాలు సింపుల్‌గా పూర్తి చేసి అరెస్ట్ చేసి తీసుకెళ్లిపోయారు. అరెస్ట్ చేసే ఉద్దేశంతోనే వారెంట్లతో సహా వచ్చారని తర్వాత స్పష్టమయింది. అయితే ఇలాంటి పరిస్థితిని ఊహించని బీఆర్ఎస్ నేతలు గట్టిగా ప్రొటెస్ట్ చేయడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. గ్రేటర్ మొత్తం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ఉన్నప్పటికీ ఎవరూ కవిత ఇంటి వద్దకు రాలేదు. కేటీఆర్, హరీష్ రావు మాత్రమే వచ్చారు. రాజకీయంగా ఏ నిర్ణయం తీసుకోవాలో నిర్ణయించుకునేలోపు కవితను ఢిల్లీకి తరలించారు.

**కవిత అరెస్టును కాంగ్రెస్ కూడా సమర్థించడం లేదు**

కవిత అరెస్టును ఖండించాల్సిందేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆమె ఆరెస్టు కుట్ర ప్రకారమే జరిగిందన్నారు. అయితే రేవంత్ ఉద్దేశంలో ఆ కుట్ర బీఆర్ఎస్, బీజేపీ కలిసి చేస్తున్నాయి. అందుకే ఇప్పటి వరకూ కేసీఆర్ కవిత అరెస్టుపై స్పందించలేదని తెలంగాణ పర్యటనలో ఉన్న మోదీ కూడా కవిత అరెస్టుపై స్పందించలేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఈడీ, సీబీఐ మోదీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ అనిస్పష్టం చేశారు. కవిత విషయంలో కేసీఅర్ కే ఒక విధానపరమైన నిర్ణయం లేదన్నారు. ఎన్నికల ముందు ఈ డ్రామాలు తెలంగాణ సమాజం గమనించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బ కొట్టేందుకు నాటకం ఆడుతున్నారని కవిత పై తండ్రిగా కేసీఅర్ కనీసం స్పందించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. కనీసం మోదీ కూడా దీనిపై స్పందించలేదని గుర్తు చేశారు. కేసీఅర్, మోదీ మౌనం వెనక మతలబు ఎంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని స్పష్టం చేశారు. నిజానికి కవితను ఎక్కడ అరెస్టు చేస్తారో అని కాంగ్రెస్ నేతలు కూడా కంగారు పడ్డారు. ఎన్నికల నోటిఫికేషన్ వస్తున్న సమయంలో ఇలాంటివి బీఆర్ఎస్ పై సానుభూతి పెంచుతాయనే ఆందోళన ఆ పార్టీలో కనిపించింది.

**కాంగ్రెస్ ఆందోళన చెందుతున్నట్లుగా బీఆర్ఎస్‌కు సానుభూతి వస్తుందా.?**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఎన్నికలకు అభ్యర్థులను ఖరారు చేయలేని పరిస్థితి. సీనియర్ నేతలంతా పార్టీ నుంచి వైదొలుగుతున్నారు. గట్టి అభ్యర్థులు కనిపించడం లేదు. ఎన్నికలు ఎదుర్కోవడానికి సరైన ఇష్యూ లేదు. ఇలాంటి సమయంలో కవిత అరెస్ట్ ద్వారా సానుభూతి ప్రయోజనం పొందే రాజకీయ అవకాశం వచ్చినట్లయింది. 6లో

## అన్నాచెల్లెళ్లు ఇద్దరూ ఒక్కటే

- బొప్పూడిలో ప్రజాగళం బహిరంగ సభ
- పాల్గొన్న నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- జగన్ పేరెత్తకుండానే ప్రధాని మోదీ ప్రసంగం





**పల్నాడు (ప్రశ్న న్యూస్)** ఏపీలో జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదని.. రెండూ ఒకటేనని ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. వారిద్దరి మధ్య రహస్య ఒప్పందం ఉందని అన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో టీడీపీ, బీజేపీ, జనసేన 6లో

ఆధారాలన్నీ ముందుపెట్టి

## ఆరా తీసిన ఈడీ

- కవితకు ప్రశ్నల వర్షం
- కవిత కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయటం ఆమెకు కోర్టు 7 రోజుల రిమాండ్ విధించటం తెలిసిందే. అయితే కస్టడీలో భాగంగా తొలి రోజు కవితను ఈడీ అధికారులు విచారించారు. కోర్టు ఆదేశాల మేరకు ఉదయం 10 నుంచి 5 గంటల వరకు 6లో

ఆ గంజాయి మొక్కల్ని

## పీకే పనిలో ఉన్నా

- రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 100 రోజులు ప్రజల కోసమే పని చేశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం నగారా మోగించినందున ఇకపై ఎన్నికలు పూర్తయ్యే వరకు తాను పూర్తి రాజకీయ పార్టీ నాయకుడిగా పని చేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అద్భుత ఫలితాలు సాధించడానికి పని చేస్తానని అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్‌లోని ఓ ఆడిటోరియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీట్ ది మీడియా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి విలేకరులు వివిధ అంశాలపై అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. "కేసీఆర్ ఆనవాళ్లు ఇంకా ఉన్నాయి. తులసి వనంలో కొన్ని కేసీఆర్ గంజాయి మొక్కలు ఇంకా వాసన వెదజల్లుతున్నాయి. విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ నిన్న మాకు నోటీసులు ఇచ్చింది. ముందు డబ్బులు కట్టాకే జీరో విద్యుత్ బిల్లు ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది. వారు ముందు సబ్సిడీ చెల్లించాకే జీరో బిల్లు ఇవ్వాలని చెబుతున్నారు. ఆ మేధావికి నేను ఒకటే చెప్తా రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చినప్పుడు ఈ ఆదేశం ఎందుకు ఇవ్వలేదు?. " 6లో

## పొత్తుదే గెలుపు

- అధికారం, డబ్బు అండతో సీఎం జగన్ అహంకారం



**చిలకలూరిపేట (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం జగన్ అధికారం, డబ్బు అండతో విర్రవీగుతున్నారని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మండిపడ్డారు. టీడీపీ, బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో చిలకలూరిపేట మండలం బొప్పూడిలో ఏర్పాటు చేసిన 'ప్రజాగళం' బహిరంగ సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 6లో

జెండాలు వేరైనా

## 3 పార్టీల అజెండా ఒకటే

- ఈ ఎన్నికల్లో గెలుపు ఎన్డీఏదే



**పల్నాడు (ప్రశ్న న్యూస్)** వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏదే గెలుపు అని, ఎవరికీ సందేహం లేదని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మోదీ ఒక వ్యక్తి కాదు భారత్ను విశ్వగురుగా మారుస్తున్న శక్తి అని, మోదీ అంటే సంక్షేమం, అభివృద్ధి, భవిష్యత్తు, ఆత్మవిశ్వాసం అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని బొప్పూడిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. మన కూటమికి అండగా ఉంటామని సభకు భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు సైతం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

**జెండాలు వేరైనా మూడు పార్టీల అజెండా ఒక్కటే**

మూడు పార్టీల జెండాలు వేరైనా తమ అజెండా ఒక్కటే. అభివృద్ధి కార్యక్రమాలతో సంపద సృష్టించిన వ్యక్తి ప్రధాని మోదీ. సంక్షేమ పథకాలకు కొత్త నిర్వచనం చెప్పారు మోదీ. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనేవి ప్రధాని మోదీ నినాదాలు. పేదరికం లేని భారత్ అనేది మోదీ కల అని 6లో

## బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్

- కాంగ్రెస్ లో చేరిన రంజిత్ రెడ్డి, దానం నాగేందర్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఓ వైపు ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత అరెస్టు కాగా మరోవైపు కీలక నేతలు పార్టీకి దూరమవుతున్నారు. తమకు కలిసొచ్చే పార్టీలోకి జంప్ అవుతున్నారు. ఇప్పటికే నలుగురు సిట్టింగ్ ఎంపీలు కారు దిగి కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరగా తాజాగా మరో 6లో



## ఎన్నికల షెడ్యూల్‌లో మార్పు

- దేశంలో ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు
- లోక్‌సభ ఓట్ల లెక్కింపు, ఫలితాలు జూన్ 4న
- అరుణాచల్ ప్రదేశ్, సిక్కిమ్‌లో జూన్ 2 ఫలితాలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ వెల్లడించిన ఎన్నికల సంఘం ఫలితాల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఓట్ల లెక్కింపు షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు చేసింది. నిన్న వెల్లడించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4 న దేశవ్యాప్తంగా ఎన్నికల ఫలితాలు విడుదలవుతాయి. అయితే ఇప్పుడు ఈ తేదీలలో మార్పులు చేసింది. అరుణాచల్ ప్రదేశ్, సిక్కమ్‌లో ముందుగానే ఫలితాలు వెల్లడించాలని నిర్ణయించింది. మిగతా అన్ని చోట్లా జూన్ 4నే ఫలితాలు వెలువడినా అరుణాచల్ ప్రదేశ్, సిక్కిమ్‌లో మాత్రం అంత కన్నా ముందే విడుదల చేయనుంది. 6లో




## 'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- తెలంగాణలో హాజరుకానున్న 5.08 లక్షల విద్యార్థులు
- ఏపీలో హాజరుకానున్న 7 లక్షలకుపైగా విద్యార్థులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మార్చి 18 నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 11,469 పాఠశాలలకు చెందిన 5,08,385 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో బాలురు 2,57,952 మంది, బాలికలు 2,50,433 మంది ఉ న్నారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షాకేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మార్చి 18 నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభంకానుండగా మార్చి 30తో ప్రధాన పరీక్షలు, ఏప్రిల్ 2తో ఒకేషనల్ పరీక్షలు 6లో



# శిల్పారామంలో

## ఆలరించిన భరతనాట్య నృత్య ప్రదర్శన



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు విశాఖపట్నం నుండి విచ్చేసిన కళారాధన మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ డాక్టర్ తాళ్ళపాక సందీప్ కుమార్, శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో పుష్పాంజలి, మూషిక వాహన, ముద్దుగారే యశోద, శివతాండవం,మహాగణపతి, కాలభైరవాష్టకం, జయము జయము, అన్నమాచార్య కీర్తనలు,కళా పూజ, జగన్మోహన, దుర్గ స్తుతి,అభంగ్,హనుమ చాలీసా మొదలైన అంశాలను ఆరాధ్య, శ్రీవల్లి, సంయుక్త,హాసిక, మోనిష,లేఖ్య, తన్మయి, జ్ఞాపక, నేహశ్రీ,సంజన మొదలైన కళాకారులూ ప్రదర్శించి చూపరులను ఎంతగానో మెప్పించారు.

## శ్రీశైలం దేవస్థానం లో పల్లకీ ఉత్సవం



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)లోకకల్యాణం దేవస్థానం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.

## శ్రీశైల క్షేత్రం లో అన్నప్రసాద వితరణకు కు రూ, లక్ష విరాళం

### దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కు ప్రకాశం వాస్తవ్యులు మురళీకృష్ణ , 1,00,000/-విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు టి. హిమబిందు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

## పార్టీ మారిన దానం నాగేందర్ - కన్నెర్ర చేసిన విపక్షం

- రెండు గంటలకు పైగా వేచి చూసిన ఎమ్మెల్యేలు
- దానం నాగేందర్ పై అనర్హత వేటుకు ప్రయత్నం
- తొలుత అపాయింట్మెంట్ ఇచ్చిన స్పీకర్ అందుబాటులో లేకపోవడంతో మళ్లీ నేడు కలవాలని నిర్ణయం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని పిటిషన్ సమర్పించేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఈ మేరకు ఆదివారంసాయంత్రం ఆరు గంటలకు అపాయింట్ మెంట్ ఇవ్వడం తో స్పీకర్ ప్రసాద్ కుమార్ ఇంటికి బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి ,మాగంటి గోపీనాథ్ ,కాలేరు వెంకటేష్ ,ముఠా గోపాల్ వెళ్లారు.ఆరింటికి అపాయింట్ మెంట్ ఇచ్చి రాత్రి ఎనిమిదిన్న దాకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను స్పీకర్ ప్రసాద్ కుమార్ కలవలేదు. ఇంట్లో లేకపోవడం తో స్పీకర్ కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫోన్ చేసినా ప్రసాద్ కుమార్ స్పందించలేదు.రెండున్నర గంటలు స్పీకర్ నివాసం వద్ద నిరీక్షించి వెనుదిరిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. స్పీకర్ అపాయింట్ మెంట్ ఇచ్చి తమను కలవక పోవడం భాధాకరమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి ఒత్తిడి తోనే స్పీకర్ తమను కలవలేదన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. నేడు మరోసారి స్పీకర్ కు దానం నాగేందర్ పై అనర్హత వేటు వేయాలని పిటిషన్సమర్పించేందుకు ప్రయత్నిస్తామని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీడియా ప్రతినిధులకు తెలియజేశారు.

## నాలుగు మండలాల సన్నాహక సమావేశంలో పెద్దపల్లి పార్లమెంటు టీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



మంథని (ప్రశ్న న్యూస్ )రానున్న లోక్ సభ ఎన్నికల్ల నేపథ్యంలో మంథని నియోజకవర్గం పరిధిలోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని మండలాల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశంలో పాల్గొన పెద్దపల్లి పార్లమెంట్ టిఆర్ఎస్ అభ్యర్థికొప్పుల ఈశ్వర్



మాట్లాడుతూతెలంగాణ రాకముందు 60 సంవత్సరాలు పాలించిన పాలకుల పాలనలో ప్రజల ఇబ్బందులు పడ్డారు అందరికీ తెలుసు. గోదావరి నీళ్ల సముద్రంలో కలుస్తున్న చూస్తూ ఉన్నారు తప్పవాటిని ఒడిసిపట్టి వ్యవసాయానికి సాగు నీళ్లు ఇచ్చి సస్యశ్యామలం చేయాలని ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సోయి ఎందుకు లేదు..కెసిఆర్ పాలనలో రైతులకు అందిన నీళ్లు.కాంగ్రెస్ పార్టీ పాలనలో నీళ్లు ఎందుకు రావడం లేదు.కెసిఆర్ చేసినప్పుడు కనిపిస్తున్నాయి కానీ ఆస్తులు కనిపిస్త లేవు.కాంగ్రెస్ ఇచ్చిన ఆచరణకు యోగ్యం కానీ హామీలను నమ్మి ప్రజలు ఓటు వేసి, మోసపోయి గోసపడుతున్నారు.అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కావచ్చు. కాని గెలిచేది మాత్రం పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలే.ఈ ఎలక్షన్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరూ తామే అభ్యర్థి గా పనిచేయాలి.కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ పాలన కుటుంబ పాలన అన్నారు.. కానీ పెద్దపల్లి పార్లమెంటరీ లో చెన్నూర్, బెల్లంపల్లి, ఎమ్మెల్యేలు వారే, ఇప్పుడు ఎంపి టికెట్ వారి కొడుక్కి మీది కుటుంబ పాలన కాదా. ప్రజలు అన్ని గమనిస్తున్నారు.50 వేల కోట్లకు అధిపతులు, టూరిస్ట్ నాయకులు, ఎలాంటి వారు ఎన్నికలు రాగానే కనిపిస్తారు. ఎలాంటి వాళ్లు వచ్చాక హడావిడిగా చేరికలు ప్రారంభం అవుతాయి. వాళ్ళు గెలిస్తే హైదరాబాద్ లో ఉంటు వారి వ్యాపారాలు చూసుకుంటారు. వాళ్లు అక్కడి నుంచి వచ్చారు. ఈ మట్టికి ఏమైన సంబంధం ఉందా. వలస పక్షుళ్ళ వస్తారు పోతారు.ప్రజా నాయకుడు కావాలా. పైసల నాయకుడు కావాలా.కార్యక్రమంలో పుట్ట మధూకర్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ మోసాల పునాదుల పైన పరిపాలనలోకి వచ్చిన పార్టీ కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రభుత్వం లోకి రావడానికి 420 హామీలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాడుకొన్ని చానాల్లను కొనుక్కొని, ఈ ఆరు అమలు గాని హామీలను ప్రచారం చేశారు.ఎన్నికల కోసమే బిసి కుల గణన అని తెర తీశాడు.ప్రభుత్వం దగ్గర పైసలు లేవు. అంటున్న ముఖ్యమంత్రి, హామీ గాని ఆరు గ్యారంటీ ల ప్రచారం కోసం పేపర్ ప్రకటనల కోసం డబ్బులు ఎక్కడ నుండి వస్తున్నాయోకెసిఆర్ పై కోపం తో లక్షల ఎకరాల పంటలను ఎండబెట్టారు.మంత్రులు ఇసుక లారీలు పుట్ట మధువి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పవన్ ప్రసంగాన్ని అడ్డుకున్న ప్రధాని మోదీ

### కరెంటు లైట్ల స్తంభాలు దిగాలంటూ ప్రజలకు విజ్ఞప్తి



చిలకలూరిపేట (ప్రశ్న న్యూస్) చిలకలూరిపేట సభలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతుండగా ప్రధాని నరేంద్ర మోడీ కలుగజేసుకున్నారు. దీంతో ఒక్కసారిగా కలకలం చోటు చేసుకుంది. చిలకలూరిపేట సమీపంలో టిడిపి బిజెపి జనసేన సంయుక్తంగా ప్రజా గళం బహిరంగ సభ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. జనసేన అధినేత పవన్ మాట్లాడుతూ వైసీపీ సర్కార్ ను టార్గెట్ చేసుకున్నారు. సీఎం జగన్ తీరును ఎండగట్టారు. సభకు లక్షలాదిమంది జనాలు తరలివచ్చారు. దీంతో సభా ప్రాంగణం కనుచూపు మేరలో కూడా జనాలే కనిపించారు. కొందరైతే నాయకులను చూసేందుకు లైట్స్ టవర్స్ కూడా ఎక్కేశారు.జనసేన అధినేత పవన్ మాట్లాడుతుండగా పెద్ద ఎత్తున యువత కేరింతలు కొట్టారు. కొందరు విద్యుత్ లైట్లకు సంబంధించి టవర్లు ఎక్కారు. దీంతో ఒక్కసారిగా ప్రధాని మోదీ కలుగజేసుకున్నారు. తాను కూర్చున్న ప్లేస్ నుంచి లేచి వచ్చి పవన్ ప్రసంగం మధ్యలో కల్పించుకున్నారు. మైక్ వద్దకు వచ్చి అందరూ కిందకు దిగాలని ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు పోతాయి. అందరూ కిందకు దిగాలని వేడుకుంటున్నాను' అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రోటోకాల్ వీడి మరి మైక్ వద్దకు వచ్చి చెప్పారు ప్రధాని. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు టవర్స్ ఎక్కిన జనాలను కిందకు దించారు. ప్రధాని తీరుతో సబికులతో పాటు జనాలు సైతం ఆశ్చర్యపోయారు. మోడీని పొగడ్తలతో ముంచెత్తారు.అయితే ప్రధాని మోదీ ఇలా సమయస్ఫూర్తిగా స్పందించడం ఇదేం తొలిసారి కాదు. గతంలో చాలా సందర్భాల్లో ఇదేవిధంగా ప్రవర్తించారు. అటు తన కాన్వాయ్ ని పక్కన పెట్టి మరి అత్యవసర సమయాల్లో అంబులెన్సులకు దారి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడంలో ప్రధాని ముందుంటారు. అయితే ఈ సభలో మాత్రం పవన్ మాట్లాడుతుండగా ప్రధాని ఒక్కసారిగా కలుగజేసుకోవడంతో అందరూ ఆశ్చర్యపోయారు. ప్రోటోకాల్ పక్కన పెట్టి మరి తానే ప్రజలకు స్వయంగా విజ్ఞప్తి చేయడం ఆకట్టుకుంది.

## ఎలక్టోరల్ బాండ్లలో బీజేపీకే రూ.6,986కోట్లు..!

ఎలక్టోరల్ బాండ్లపై భారత ఎన్నికల సంఘం ఆదివారం రెండో జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్‌బీఐ సమర్పించిన డేటాను మరోసారి అందుబాటులో ఉంచినట్లు ఈసీ పేర్కొంది. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బీజేపీ పార్టీ రూ.6,986.50కోట్లు అందుకున్నది. 2019-20 మధ్య కాషాయ పార్టీకి రూ.2,555 కోట్లు బాండ్లు అందాయని ఈసీ డేటా తెలిపింది. బీజేపీ పార్టీ తర్వాత అత్యధికంగా మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణముల్ కాంగ్రెస్ పార్టీకి రూ.1,397కోట్ల విలువైన బాండ్లు అందాయి. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఎలక్టోరల్ బాండ్ల ద్వారా మొత్తం రూ.1,334.35 కోట్లను రీడీమ్ చేసింది. ఆ తర్వాత రూ.1,322కోట్లు బీఆర్ఎస్, రూ.944.50కోట్ల బీజేడీకి వచ్చాయి. తమిళనాడుకు చెందిన డీఎంకే పార్టీకి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా మొత్తం రూ.656.50కోట్లు అందాయి. ఫ్యూచర్ గేమింగ్ సంస్థ నుంచే రూ.509 కోట్లు డీఎంకే అందుకున్నది. అలాగే ఏపీకి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ రూ.4402.80కోట్లు, తెలుగుదేశం పార్టీ రూ.181.35కోట్లు వచ్చినట్లు ఈసీ డేటా పేర్కొంది.

## రథోత్సవానికి హాజరైన యువతి.. కిడ్నాప్ చేసి సామూహిక లైంగిక దాడి



చెన్నై: రథోత్సవానికి హాజరైన యువతిని కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. ఒక చోటకు తీసుకెళ్లి సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మార్చి 9న 17 ఏళ్ల యువతి వెల్లకోవిల్‌లోని వీరకుమారస్వామి రథోత్సవాన్ని చూసేందుకు అక్కడకు వెళ్లింది.కాగా, ఏడుగురు వ్యక్తులు ఆ యువతిని కిడ్నాప్ చేశారు. ఒక ప్రదేశానికి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధిత యువతి ఈ విషయాన్ని తన కుటుంబ సభ్యులకు చెప్పింది. దీంతో వారి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్ట్ చేసేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మరోవైపు కామరాజపురమ్‌కు చెందిన 32 ఏళ్ల నిందితుడిని, 29 ఏళ్ల మరో నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వారిద్దరి నుంచి సేకరించిన సమాచారంతో మిగతా ఐదుగురు నిందితులను కూడా అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై మరింతగా దర్యాప్తు చేస్తున్నారు.

## అత్త మరణం తట్టుకోలేక ఆగిన కోడలు గుండె.. యాదాద్రి జిల్లాలో విషాదం



యాదాద్రి భువనగిరి జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. అత్త మరణాన్ని తట్టుకోలేక తీవ్ర మనోవేదనకు గురైన కోడలు హఠాన్మరం చెందింది. గుండెలు పగిలేలా రోదిస్తూ అత్త మృతదేహం వద్దనే కుప్పకూలింది. వివరాల్లోకి వెళ్తే.. యాదగిరిగుట్ట మండలం గొల్లగుడిసెల గ్రామానికి చెందిన భారతమ్మ ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందింది. అత్త మరణవార్త విని కోడలు మంగమ్మ గుండెలు పగిలేలా రోదించింది. పొద్దుట్నుంచి అత్త మృతదేహం వద్దనే విలపిస్తూనే ఉంది. ఈ క్రమంలో ఏడుస్తూ ఏడుస్తూ ఒక్కసారిగా కుప్పకూలి అపస్మారక స్థితిలోకి వెళ్లింది. ఇది గమనించి కుటుంబ సభ్యులు మంగమ్మను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించగా.. మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయింది. ఒకేసారి అత్తాకోడళ్లు మృతి చెందడం ఆ ఇంట్లో విషాదాన్ని నింపింది. వాళ్ల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మంచులో చిక్కుకున్న 120 మంది ప్రయాణికులు.. ప్రత్యేక హెలిక్యాప్టర్‌లలో తరలింపు



వరుస హిమపాతాల కారణంగా జమ్ముకశ్మీర్‌లోని బందిపొర జిల్లాలో తీవ్రంగా మంచు పేరుకుపోయింది. దాంతో రాహదారులు మూసుకుపోయి ప్రయాణికులు ఎక్కడికక్కడ చిక్కుకున్నారు. మొత్తం 120 మంది ప్రయాణికులు మంచులో చిక్కుకోవడంతో వారిని తరలించడం కోసం బందిపొర జిల్లా అధికారులు ప్రత్యేక హెలికాప్టర్‌లను ఏర్పాటు చేశారు.

బందిపొర పట్టణం నుంచి కంజల్వాన్ ఏరియాకు 60 మందిని, కంజల్వాన్ ఏరియా నుంచి బందిపొరకు మరో 60 మందిని తరలించినట్లు జిల్లా అధికారులు వెల్లడించారు. మంచులో చిక్కుకున్న ప్రయాణికులను హెలికాప్టర్‌ల ద్వారా తరలిస్తున్న దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా వీక్షించవచ్చు..

## కాంగ్రెస్ పార్టీవి రౌడీ రాజకీయాలు.. కొప్పుల ఈశ్వర్ మండిపాటు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని నాశనం చేస్తుందని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగు నీళ్లు ఇవ్వడం లేదని.. నీళ్లు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. సాగు నీటి కోసం రైతులు రోడ్డెక్కుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధుతో కలిసి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రౌడీ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. అదే బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రాష్ట్రంలో ఫ్రెండ్లీ రాజకీయాలు చేశామని తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మరింత నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆలోచనతో ఓటు వేయాలని.. బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

# వింటర్ బ్లూస్ వేధిస్తుంటే..




శీతకాలం రాగానే కొందరిలో తెలియని నీరసం ఆవహిస్తుంది. ప్రతి చలికాలం ఇలానే జరుగుతుంటే.. సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ (ఎస్ఏడీ)కు గురవుతున్నట్టు లెక్క. దీన్నే ఆంగ్లంలో **'వింటర్ బ్లూస్' అంటారు. ఈ రుగ్మత లక్షణాలు..**మనసులో అకారణ బాధ, నిరుత్సాహం, నిరాసక్తత, అతిగా తినడం, వేగంగా బరువు పెరగడం, అధిక కార్బొహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవాలనే కోరిక కలగడం, అతి నిద్ర, అలసట.. సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్‌ను సూచించేవే.చలికాలంలో సూర్యకాంతి తగ్గడం వల్ల శరీరంలోని జీవగడియారం పని తీరుకు అంతరాయం కలుగుతుంది. దీన్నొక కారణంగా చెప్పవచ్చు. ఎండ తక్కువగా తగలడం వల్ల రక్తంలో సెరటోనిన్‌గా పిలిచే ఫీల్‌గుడ్ హార్మోన్ స్థాయులు తగ్గిపోతాయి. ఫలితంగా నిరుత్సాహం, కుంగుబాటు ఆవహిస్తాయి. వంశ పారంపర్యంగానూ వచ్చే ఆస్కారం ఉంది. లోపం ఇదే.. ప్రధానంగా విటమిన్-డి తక్కువగా ఉండే ఆహారం తీసుకునే వారు దీని బారిన పడతారు.జాగ్రత్త పడాల్సిందే.. శీతకాలంలో వచ్చే ఈ సమస్యల్ని అశ్రద్ధ చేస్తే తీవ్ర అనారోగ్యానికి దారితీయవచ్చు. నలుగురిలో కలవ లేకపోవడం, ఆఫీసులో సరిగ్గా పనిచేయలేకపోవడం ప్రధాన లక్షణాలు. మద్యం, మాదకద్రవ్యాలకు అలవాటు పడవచ్చు. అకారణ దుఃఖం, ప్రతికూల ధోరణులు, ఆత్మహత్య ఆలోచనలు వెంటాడుతాయి.విటమిన్-డి మాత్రలతో పాటు యాంటీ డిప్రెసెంట్స్ ఇస్తారు. వివిధ థెరపీల ద్వారా వైద్యులు చికిత్స చేస్తారు. వ్యాయామం, సమ తులాహారమూ ముఖ్యమే.

# ఈ తమ్ముడు మళ్ళీ దొరకడు!



'ఇమ్ముగ చదువనినోరును, అమ్మాయని పిలిచి అన్నమడుగని నోరున్, తమ్ముల పిలువని నోరును..." అన్న సుమతీ శతకంలోని పద్యం గురించి తెలుసుకుంటున్నాం. లోకంలో స్నేహితులు ఎక్కడికెళ్ళినా దొరుకుతారు. చిన్నతరగతులనుంచీ, కళాశాలలు ...ఆ తరువాత ఉద్యోగాల్లో ...అలా అన్ని స్థాయుల్లో, అన్ని ప్రాంతాల్లో, అన్ని వేళ ల్లో దొరుకుతారు. పెళ్ళిళ్ళు తదితరాలతో బాంధవ్యాలు కలిసి బంధువులు కూడా కొత్తగా దొరుకుతుంటారు. పుట్టగానే పరమేశ్వరుడిచ్చిన బంధుత్వం మాత్రం అమ్మానాన్నలతోనే. వాళ్ళ ఆఖరి ఊపిరి వరకు వాళ్ళు కోరుకునేది, నీవు వాళ్ళకు ఏదో చేయాలని కాదు, నీకు వాళ్ళేం చేయగలరని...! ఆ ఆర్తి సహజంగా వాళ్లకు తప్ప వేరెవరికీ ఉండనే ఉండదు. అటువంటి వాటిలో ఒకటి అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ళతో ఉండే అనుబంధం. నాతో కలిసి పుట్టిన వాళ్ళతో అనుబంధం అపూర్వం. నా తమ్ముడు ఈ జన్మకంతటికీ వాడే నా తమ్ముడు. అక్క ఈ జన్మకు ఆమే అక్క. నేను చాలామందిని చెల్లెళ్ళగా చూడవచ్చు. కానీ మా అమ్మానాన్నల కడుపున నాతో కలిసి పుట్టిన చెల్లి అదొక్కతే. దానితో సమానం మాత్రం ఎవరూ కారు, కాలేరు. వాచికంగా.. ఆమె నా చెల్లెలి తో సమానం అంటాం. కానీ ఆమె స్థానాన్ని భర్తీ చేయడం మాత్రం సాధ్యం కాదు. తోడబుట్టినవాడు అంటే ఆ అనుబంధం మరొకరితో ఉండదుగాక ఉండదు. శ్రీ రామాయణం లో రావణాసురుడు ప్రయోగించిన శక్త్యాయుధం ఒకటి లక్ష్మణుడిని తాకి ఆయన కిందపడి మూర్ఛిల్లాడు. యుద్ధంలో ఉన్న రాముడు వెంటనే వచ్చి తమ్ముణ్ణి పట్టుకుని బావురుమని ఏడ్చాడు. "దేశేదేశే కళత్రాణి దేశేదేశే చ బాంధవః తం తూ దేశ నా పశ్యామి యాత్ర భ్రాత్ర సహోదరః" అన్నాడు. భార్య దొరుకుతుంది, బంధువులు ఎక్కడికెళ్ళినా దొరుకుతారు. కానీ వాడొక్కడే ఈ జీవితానికి. అంత అపురూపం రా అన్నదమ్ములు. నువ్వే లేకపోతే నాకెందుకురా ఈ రాజ్యాలు, ఈ సుఖాలు? నాకోసం అడవికి వచ్చావు, నా కోసం యుద్ధానికి వెళ్లావు, నువ్వే పడిపోయిన నాడు నాకు మిగిలిన సుఖాలు అన్నీ ఏకమై తిరిగి లభించినా, వాటివల్ల ప్రయోజనమేమిటి?" అని అడిగాడు. తోడబుట్టినవాడు వెళ్ళిపోయిన తరువాత బతుకు శూన్యమని భావించాడు. రామలక్ష్మణ భరత శత్రుఘ్నులు నలుగురూ పట్టాభిషేక సమయానికి బతికే ఉన్నారు. వాలి సుగ్రీవుల్లో వాలి మరణించాడు. రావణ కుంభకర్ణులు ఇద్దరూ పోగా విభీషణుడొక్కడు మిగిలాడు. రామలక్ష్మణ భరత శత్రుఘ్నుల మైత్రీబంధం చూసి అక్కడే ఉన్న విభీషణుడు 'మేం మా సోదరులతో ఇలా బతకలేక పోయాం...' అని చాటుగా కళ్ళొత్తుకున్నాడు. సుగ్రీవుడి కళ్ళు చెమర్చాయి. అన్నగారు బాగా పెద్దవాడయి పోయిన తరువాత కూడా నెమ్మదిగా వాహనం దిగుతుంటే తమ్ముళ్ళు గబగబా వెళ్ళి చెయ్యి ఆసరాగా ఇచ్చి 'అన్నయ్యా! జాగ్రత్త' అంటూ తీసుకువస్తుంటే, ఏ విషయమైనా అన్నయ్యకు చెప్పి చేస్తుంటే.. తమ్ముళ్ళ మంచీచెడూ విచారించే అన్నయ్య ఎప్పుడూ వాళ్ళకు తోడుగా ఉంటే అసలు ఆ ఇంట ఎంత ఆరోగ్యం, ఎంత ఆయుర్దాయం ఉంటుందో... ఆ రక్తసంబంధం ఉన్నవాళ్లు కలుసుకోవడం ఎంత సంతోషంగా ఉంటుందో..!!!

# అకుశలాలు చివరికి దుఃఖాన్నే తెచ్చిపెడతాయి..



కుశల కర్మలు అంటే మంచి పనులు. అకుశల కర్మలు అంటే చెడ్డ పనులు. ప్రతి మనిషి మనస్సులో, ఆలోచనల్లో ఈ రెండూ ఉంటాయి. పుట్టుకతోనే 'వీరు మంచివారు' 'వీరు చెడ్డవారు' అని విభాగించుకుని పుట్టరు. వ్యక్తిగా, సామాజికంగా పెరిగిన కొద్దీ మనలో ఈ భావాలు పెరుగుతాయి. కుశల ధర్మాలు మనకి శాంతిని ఇస్తాయి. అకుశలాలు చివరికి దుఃఖాన్నే తెచ్చిపెడతాయి.అయితే మనిషి దుఃఖంలేని కుశల మార్గంలోనే నడవడం ఏదోఒక క్షణంలోనో, రోజులోనో జరిగే పని కాదు. ఎంత సాధన చేసి మంచిగుణాలు అలవర్చుకున్నా ఏదో క్షణంలో బుద్ధుడు చెప్పినట్లు చిటికె వేసినంత కాలంలో%--% అకుశలం వచ్చి ఆవహించేస్తుంది. కాబట్టి మనిషి కుశల చిత్తంతో మెలగాలంటే నిరంతరం అదే ధ్యాసలో ఉండాలి. నడవాలి. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు ఎందరో భిక్షువులు ఎంతెంతో సాధన చేసినవారు కూడా ఆ చిటికెల కాలంలోనే దారి తప్పేవారు. ఈ విషయంలో ఎందరో బుద్ధుని దగ్గరకు వచ్చి...'భగవాన్! మా చిత్తాన్ని నిలుపుకోలేకపోతున్నాం. ఏదో క్షణంలో చెడ్డ భావాలు వచ్చి పడుతున్నాయి.వానినుండి ఎలా బైటపడగలం" అని అడిగేవారు. అప్పుడు బుద్ధుడు... 'మీరు అందుకోసం నిరంతరం పది సాధనా మార్గాల్లో ఉండాలి' అంటూ వాటి గురించి చెప్పాడు. అప్రమత్తంగా ఉండటం, సోమరితనంతో గడపడం, అతిగా కోరుకోవడం, ఎంత లభించినా ఇంకా, ఇంకా కావాలి అనే అసంతృప్తి నిరంతరం నిర్లక్ష్యంగా ఉంచే అజాగ్రత్త, ఏ విషయాన్నైనా లోతుగా గ్రహించకపోవడం వల్ల కూడా అవగాహనాలేమి, చెడ్డవారి స్నేహం, వీటితోపాటుగా జాగరూకతను నిరంతరం పెంచుకోకపోవడం చెడ్డవారిని అనుసరిస్తూ, అకుశల కర్మలే శిక్షపొందుతూ ఉంటే.. ఈ పది కార్యాల వల్ల మనిషితో అకుశల ఆలోచనలు పెరుగుతాయి. అకుశల ఆచరణలు జరుగుతాయి. అలాంటి వానికి సంపద నష్టం, కీర్తి నష్టం, ప్రజ్ఞ నష్టం, సకలం నష్టం. దీనివల్ల దుఃఖం. అలాగే కుశల ధర్మాలు పెరగాలంటే ప్రమత్తతను వీడి అప్రమత్తతతో సోమరితనాన్ని వదిలి ఉండాలి. పట్టువదలని సాధనలో ఉండాలి. అధిక కోర్కెల్ని వదిలి, బతకడానికి సరిపడు మితమైన కోర్కెలు (అల్పేచ్ఛ) కలిగి ఉండాలి. సంతృప్తి కలిగి, జాగరూకతతో మెలగాలి. ప్రతి విషయం పైనా మంచి అవగాహన పెంపొందించుకోవాలి.

మంచిని చేకూర్చే మంచి మిత్రులతోనే స్నేహం చేయాలి. మంచివారిని అనుసరించాలి. మంచి కర్మల శిక్షణ పొందాలి. ఈ పది కార్యాల వల్ల మనిషిలో కుశల ఆలోచనలు పెరుగుతాయి. కుశల ధర్మాలు ఉద్భవిస్తాయి. కుశలాచరణ కలుగుతుంది. అలాంటి వారికి సంపద నష్టం కాదు. కీర్తికి నష్టం రాదు. ప్రజ్ఞ దిగజారిపోదు. దుఃఖం దరికే రాదు. అని చెప్పాడు బుద్ధుడు. ఇలా ప్రతి వ్యక్తి తనను తాను తీర్చిదిద్దుకుంటే, అది వ్యక్తికి, సంఘానికి, దేశానికి, ప్రపంచానికి మేలు అని బోధించిన తథాగత బుద్ధునికి జేజేలు!

# దోమలు మన దగ్గరకే రాకుండా

## ఉండాలంటే ఏం చేయాలంటే?



సాయంత్రమైందంటే చాలు పరుగెత్తుకొస్తాయి దోమలు. చెవుల పక్కన చేరి వాటి భాషలో హలో చెబుతుంటాయి. కుట్టి కుట్టి రక్తాన్ని పీల్చేస్తుంటాయి. అంతటితో అయిపోతుందా.. లేనిపోని రోగాలను కూడా అంటిస్తాయి. అందుకే దోమ తెరలు, ఆల్ అవుట్‌లు, రకరకాల ప్రయోగాలతో దోమల్ని దూరం పెట్టేందుకు ప్రయత్నిస్తుంటాం. ఇవన్నీ సరే.. మనం ఎక్కడున్నా సరే అసలు దోమలు మన దగ్గరకే రాకుండా ఉండాలంటే ఏం చేయాలని చాలా మంది అనుకునే ఉంటారు. తాజాగా శాస్త్రవేత్తలు కూడా ఇదే ఆలోచనపై పరిశోధన చేశారు. 4 రకాల రంగుల బట్టలు వేసుకుంటే దోమలు మనల్ని కాస్త తక్కువగా కుడతాయని, ఇంకో 4 రకాల రంగుల బట్టలేసుకుంటే మాత్రం 'అంతే' సంగతులని కనుగొన్నారు. ఆ రంగుల కథేంటో, దోమలు రంగులను ఎలా గుర్తిస్తు న్నాయో తెలుసుకుందాం. మనుషులు విడుదల చేసే కార్బన్ డై ఆక్సైడ్, చెమట వాసన, శరీర ఉష్ణోగ్రతను గుర్తించాక నేరుగా మనుషుల దగ్గరకు దోమలు వస్తున్నాయని ఇదివరకే కనుగొన్నారు. తాజా పరిశోధనలో నాలుగో అంశాన్ని కూడా శాస్త్రవేత్తలు గుర్తించారు. అదే 'రంగు'. చెమట, కార్బన్ డై ఆక్సైడ్ వాసన గుర్తించనంత వరకు మనుషులున్నా, ఇంకేమున్నా దోమలు పట్టించుకోలేదని.. కానీ వాటి వాసనను పసిగట్టాక మాత్రం ఆ వాసన వస్తున్న వైపు ఎగురుతున్నాయని గుర్తించారు. అయితే ఇందులోనూ ఇంకో ఆసక్తికరమైన అంశాన్ని కనుగొన్నారు. వాసన వచ్చే ప్రాంతంలో ఎరుపు, నారింజ, నలుపు, సియాన్ రంగులవైపు దోమలు ఎక్కువగా వెళ్లాయని.. ఆకుపచ్చ, ఊదా, నీలం, తెలుపు రంగులను పట్టించుకోలేదని గమనించారు.మనుషుల శరీరం దోమలకు ఎరుపు%--%నారింజ రంగు రూపంలో కనిపిస్తుందని, అందుకే నేరుగా మన దగ్గరకు వచ్చేస్తాయని తెలుసుకున్నారు. మన శరీర ఛాయతో వాటికి సంబంధం లేదని, అన్ని శరీరాలూ వాటికి ఎరుపు%--%నారింజ రంగులోనే కనిపిస్తాయని చెబుతున్నారు. కాబట్టి ఎరుపు, నారింజ, నలుపు, సియాన్ రంగుల బట్టలు వేసుకుంటే మన శరీర రంగుకు ఆ బట్టల రంగు తోడై దోమలు మరింత ఎక్కువగా మన దగ్గరకు వస్తాయని అంటున్నారు. ఆకుపచ్చ, ఊదా, నీలం, తెలుపు రంగుల బట్టలు వేసుకుంటే కాస్త తక్కువగా ఆకర్షితమవుతాయని వివరిస్తున్నారు. పరిశోధన కోసం ఒక్కో దోమను ఒక్కో టెస్ట్ చాంబర్‌లో పెట్టి మరీ శాస్త్రవేత్తలు పరీక్ష చేశారు. ఈ చాంబర్‌లలోకి రకరకాల వాసనలు పంపారు. అదే సమయంలో రకరకాల రంగులను ప్రదర్శించి చూశారు. ఎలాంటి వాసన లేనప్పుడు చాంబర్‌లో ఎలాంటి రంగును ప్రదర్శించినా దోమలు పట్టించుకోలేదు. కార్బన్ డై ఆక్సైడ్‌ను పంపాక ఆకుపచ్చ, నీలం, ఊదా రంగులను ప్రదర్శించినా పెద్దగా స్పందించలేదు. కానీ కార్బన్ డై ఆక్సైడ్‌తోపాటు ఎప్పుడైతే ఎరుపు, నారింజ, నలుపు, సియాన్ రంగులను ప్రదర్శించారో ఆ రంగుల వైపు వెళ్లడం గమనించారు. మామూలుగా మనం రోడ్డుపై వెళ్తున్నప్పుడు మంచి బిర్యానీ వాసన వస్తే 'ఎక్కడినుంచబ్బా' అని అటూ ఇటూ చూస్తాం. దోమలు కూడా కార్బన్ డై ఆక్సైడ్ వాసన రాగానే 'వాటి బిర్యానీ' ఎక్కడని చూస్తాయని శాస్త్రవేత్తలు సరదాగా చెప్పారు. శాస్త్రవేత్తలు తమ చేతికి రకరకాల గ్లోవ్స్ వేసుకొని కూడా పరిశీలించారని, అందులోనూ ఎరుపు, నారింజ, నలుపు, సియాన్ రంగు గ్లోవ్స్ వైపు దోమలు ఎక్కువగా వెళ్లాయని.. ఆకుపచ్చ, ఊదా, నీలం, తెలుపు రంగుల గ్లోవ్స్‌ను పట్టించుకోలేదని తెలిపారు. దోమలు వాటి ఆహారాన్ని ఎలా వెతుకుతాయో తెలుసుకోవడానికి ఇది తొలిమెట్టేనని, మనుషుల శరీరం నుంచి వచ్చే వాసనలను ఎలా అవి గుర్తిస్తున్నాయో తెలుసుకోవాల్సి ఉందని చెప్పారు.

# ఆ ఊరే ఓ సైన్యం..

# ఉగ్గిపాలతో పాటు ధైర్యాన్ని నూరి పోస్తూ..





ముగడ(బాడంగి)/విజయనగరం: ఆ గ్రామ తల్లులు తమ పిల్లలకు ఉగ్గిపాలతో పాటు ధైర్యాన్ని నూరిపోస్తున్నారు. దానినే ఊపిరిగా మారుస్తున్నారు. వీరులుగా తీర్చిదిద్దుతున్నారు. క్రమశిక్షణ అలవాటు చేస్తూ భరతమాత సేవకు సిద్ధం చేస్తున్నారు. యుక్తవయసు రాగానే సరిహద్దులో సేవలందించేందుకు పంపిస్తున్నారు. అందుకే.. ఆ ఊరే ఓ సైన్యంగా మారింది. ధైర్యసాహసాలతో శత్రుదేశ సైనికుల్లో వణుకుపుట్టించే మిలటరీ వీరులకు పుట్టినిల్లుగా మారిన ముగడ గ్రామంపై ఈ వారం 'సాక్షి' సండే స్పెషల్. ఈ గ్రామం పేరుచెబితే ఠక్కున గుర్తొచ్చేది సైనికులే. గ్రామంలో సుమారు 983 కుటుంబాలు నివసిస్తుండగా.. 200 మంది ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, బీఎస్ఎఫ్ దళాల్లో పనిచేస్తున్నారు. నాలుగువేల మంది జనాభా ఉన్న గ్రామంలో రెండువేల మందివరకు విద్యావంతులు ఉన్నారు. గ్రామ యువత క్రమశిక్షణకు మారుపేరు. స్వాతంత్ర్యం వచ్చిన నుంచి గ్రామానికి చెందిన యువకులు సైన్యంలో సేవలందిస్తూ వస్తున్నారు.తల్లులు ధైర్యాన్ని నింపుతూ పిల్లలను పెంచుతుంటే... తండ్రులు దేశ సేవలో తరలించేలా ప్రోత్సహిస్తున్నారు. త్రివిధ దళాల్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు యువతకు దిశానిర్దేశం చేస్తున్నారు. చిన్నప్పటి నుంచే శారీరక దారుఢ్యం పెంచుకునేలా తర్ఫీదునిస్తున్నారు. రక్షణ దళాల్లో చేరేందుకు అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు. చైతన్యం నింపుతున్నారు.గ్రామానికి చెందిన దాదాపు 63 మంది త్రివిధ దళాల్లో పనిచేసి ఉద్యోగవిరమణ పొందారు. మరికొందరు కల్నల్, లెఫ్టినెంట్ కల్నల్, సేబేదార్ వంటి కేడర్‌లలో పనిచేస్తున్నారు. స్వర్గీయ చప్ప సూర్యనారాయణ (వైద్యాధికారి)గా పనిచేయగా, స్వర్గీయ కోటస్వామినాయుడు, తెంటు స్వామినాయుడు కల్నల్‌గా సేవలందించారు. ప్రస్తుతం యమాల శ్రీనివాసరావు రాజస్థాన్ కోటిలో సుబేదార్‌గా పనిచేస్తుండగా, చొక్కాపు విజయ్‌కుమార్ అస్సాంలో కెప్టెన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మత్సరాము మద్రాస్ ఇంజినీరింగ్ సర్వీస్‌లో పనిచేసి రిటైర్ అయ్యారు. వైమానికాదళంలో వివిధ క్యాడర్లలో పనిచేసి రిటైర్ అయినవారిలో మత్స మురళీధరరావు, మత్సరాము ఉన్నారు. మత్సరాము కొడుకు వైమానిక దళంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు.ముగడలో సైనికులు స్వయంగా ఓ గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో దినపత్రికలతో పాటు గ్రామ యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం ఈ గ్రంథాలయమే ఉద్యోగాల సాధనకు బాసటగా నిలుస్తోంది. విజ్ఞానం పంచుతోంది.దేశానికే కాదు.. తమ గ్రామానికి సైనికులు సేవలందిస్తున్నారు. వివిధ పర్వదినాల్లో గ్రామానికి చేరకుని పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. సొంత డబ్బులతో రోడ్లు బాగుచేస్తున్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తున్నారు. అందుకే...గ్రామం ఎప్పుడు చూసినా పరిశుభ్రంగా కనిపిస్తుంది. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను ఘనంగా జరుపుతారు. దేశభక్తిని ప్రదర్శిస్తారు.స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మిలటరీలో చేరేందుకు యువకులు భయపడేవారు. అప్పట్లో గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు యామల స్వామినాయుడు మిలటరీలో చేరేలా యువతను ప్రోత్సహించారు. సొంత బావమరిది కోట స్వామినాయుడు మిలటరీలో చేరేలా శిక్షణ ఇచ్చారు. ఆయన కల్నల్ స్థాయికి ఎదిగి గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలిచారు. సైన్యంలో చేరేలా యువతకు స్ఫూర్తిమంత్రం బోధించారు. అప్పటి నుంచి గ్రామ యువత దేశ సేవకు పునరంకితమవుతూనే ఉంది.ఆర్మీలో చేరడం గర్వంగా ఉంది. వివిధ క్యాడర్లలో పనిచేశాను. ప్రస్తుతం రాజస్తాన్‌లోని కోటలో సుబేదార్‌గా విధులు నిర్వర్తిస్తున్నా. నా తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనా..

చదువులో ప్రోత్సహించారు. వారిచ్చిన నైతిక మద్దతుతోనే సైన్యంలో చేరాను. వైమానిక దళంలో పనిచేయడం నా అదృష్టం దేశరక్షణలో భాగంగా త్రివిధ దళాల్లో ఒకటైన వైమానికదళంలో ఫిట్టర్‌గా, వర్క్‌డ్ ఆఫీసర్‌గా పనిచేసి రిటైర్ అయ్యాను. కోరుకొండ సైనిక్ స్కూల్‌లో చదివిన వెంటనే ఎయిర్‌ఫోర్స్‌కు సెలక్టయ్యాను. నా తండ్రి మత్ససూర్యనారాయణ మద్రాస్‌లో డాక్టర్ కోర్స్ చదివారు. ఆయన ప్రోత్సాహంతోనే వైమానిక దళంలో చేరాను. దేశానికి సేవచేసే భాగ్యం కలగడం నా అదృష్టం.

# సంస్కారాలు



గృహస్థు పాటించాల్సిన సంస్కారాల గురించి మనకు మన ప్రాచీన మహర్షులు గృహ్య సూత్రాల రూపంలో, కొన్ని వేల సంవత్సరాల క్రితమే చెప్పి ఉన్నారు. సంస్కారం అంటేనే సంస్కరించునది అని అర్థం. అంటే, ఈ సంస్కారాలు పాటించడం ద్వారా మనిషి సంస్కారవంతుడు అగుచున్నాడు. ఏవిధంగా అయితే మట్టిలో ఇతర ఖనిజలవణాలతో కలిసిపోయి దాదాపుగా మట్టిలాగే దొరికిన బంగారం, సంస్కరించబడి, అనుభవయోగ్యమైన సువర్ణంగా, ఆభరణాలుగా మారుతుందో, అలాగే మనిషి కూడా సంస్కారాలు పాటించడంద్వారా ఉన్నతమైన జీవన విధానాన్ని, పరిపక్వమైన మానసికస్థితిని పొందుచున్నాడు. తద్వారా సమస్తజనాలూ సుఖసంతోషాలతో నివసించగలిగేలా క్రమశిక్షణతో కూడిన నడవడికగల ఒక సర్వోన్నత ధార్మికసమాజాన్ని నిర్మించగలిగాడు. సంస్కారాల సంఖ్యగురించి అభిప్రాయ భేదాలున్నా, లోకంలో ప్రాచుర్యంపొందినవి మాత్రం పదహారే. ఈ పదహారు రకాల సంస్కారాల గురించి, అవి అనుసరించాల్సిన సమయాల గురించి, వాటి విధానాల గురించి, ఈ వ్యాసంలో క్లుప్తంగా తెలుసుకుందాం. మనిషికి ఈ సంస్కారాలు జరిగినట్లుగా మనకంటికి ఏమైనా మార్పులు కనిపిస్తాయా? అంటే కొన్ని సంస్కారాల తాలూకు మార్పులు కంటికి కనిపిస్తాయి, కొన్ని కనిపించవు. ఎందుకంటే, కొన్ని సంస్కారాలు శరీర సంబంధ వేషభాషలలో మార్పులు తీసుకొస్తే, కొన్ని సంస్కారాలు మానసిక పరిపక్వతనీ, ఉన్నతమైన ఆలోచనావిధానాన్నీ, సామాజిక శ్రేయస్సును కలిగిస్తాయి. శరీర సంబంధ మార్పులు కంటికి కనిపిస్తాయి, కానీ మానసికమైన మార్పులు మాత్రం వారి ప్రవర్తనలో, మాట్లాడే విధానంలో, ఎదుటివారిని గౌరవించే తీరులో, వారు తీసుకునే నిర్ణయాలలో ప్రతిబింబిస్తాయి. ఏది ఏమైనా, 'వస్త్రేణ వపుషా వాచా విద్యయా వినయేనచ వకారైః పంచభిర్యుక్తః నరోభవతి పూజితః' అను ఆర్యోక్తిని అనుసరించి, ఒక వ్యక్తి గౌరవించబడాలంటే, పంచవకారాలైన వస్త్రం, వేషభాషలు, విద్యా వినయాలను పాటించాలి. వాటిని నేర్పించేది కూడా ఈ సంస్కారాలే. గర్భాధానం మొదలుగాగల పదిహేను సంస్కారాలు మనిషి జీవించి వుండగా జరిపించేవి కాగా, పదహారవ సంస్కారమైన అంత్యేష్టిమాత్రం మనిషి మరణించిన తరువాత జరిపించేది. ఇది మానవశరీరాన్ని అగ్ని మొదలైన పంచభూతాలకు హవిస్సుగా అర్పించే పరమ పవిత్రమైన సంస్కారంగా శాస్త్రాలు పేర్కొన్నాయి. దాదాపుగా ప్రతి సంస్కారమూ అగ్నిని ఆధారంగాచేసుకునే జరపాలని సమస్త గృహ్యశాస్త్రాలూ చెప్తున్నాయి. సంస్కారాల వలన సంస్కరింపబడి, దయ ఓర్పు మొదలైన ఆత్మగుణాలు కలిగినవారు పరమపదాన్ని పొందుతారని స్మృతులు చెప్తున్నాయి. సంస్కారాల వరుసక్రమంలో అభిప్రాయ భేదాలున్నా, దాదాపుగా అందరూ అంగీకరించిన వరుసక్రమాన్ని అనుసరించే వాటిని వివరించడం జరుగుతుంది.

# వజ్రాల సీతాకోక చిలుకల బ్యాగు.. విలువెంతో తెలుసా!



రోమ్: సాధారణంగా ఓ హ్యాండ్ బ్యాగు ఖరీదు 500 రూపాయల నుంచి ప్రారంభమై వేలల్లో ఉంటుంది. ఇక కొన్ని ప్రత్యేకమైన బ్రాండ్స్‌కు చెందిన ఫ్యాషన్ హ్యాండ్ బ్యాగుల విలువ లక్షల్లో ఉంటుంది. కానీ ఇటలీకి చెందిన ఓ బ్యాగుల కంపెని ఇటివల తయారు చేసిన బ్యాగు విలువ తెలిస్తే అందరూ నోళ్లు వెల్లబెట్టాల్సిందే. అలిగేటర్(మొసలి జాతికి చెందిన) చర్మంతో తయారు చేసిన ఈ చిన్న బ్యాగు విలువ రూ. 53 కోట్లు అంట. దీంతో ప్రస్తుతం ఇది ప్రపంచంలోని అత్యంత ఖరీదైన బ్యాగు అయ్యింది. అయితే దానికి ఎందుకు అంతా ఖరీదు అని ఆలోచిస్తున్నారు. ఎందుకంటే ఈ బ్యాగును వజ్రాలు, మరకత మాణిక్యాలతో పాటు విలువైన రాళ్లతో అలంకరించారు. దీనిని బోరిని మిలానేసి అనే లగ్జరీ లెదర్ హ్యాండ్ బ్యాగుల కంపెనీ తయారు చేసింది. చూడగానే కళ్లు చెదరిలా తయారు చేసిన ఈ బ్యాగును అలిగేటర్ చర్మంతో తయారు చేసిన ఈ బ్యాగుపై తెల్లరంగు బంగారంతో తయారు చేసిన 11 సీతాకోక చిలుకలను అమర్చారు. ఈ సీతాకోక చిలుకలపై మొత్తం 30 క్యారట్ల వజ్రవైఢూర్యాలు, అరుదైన మరకత మాణిక్యాలను పొదిగారు. అయితే ఈ బ్యాగు తయారు చేసేందుకు దాదాపు 1000 గంటలకు పైగా సమయంలో పట్టిందని ఈ సంస్థ వెల్లడించింది. దీనితోపాటు ఇలాంటివే మరో రెండు బ్యాగులను కూడా ఈ సంస్థ తయారు చేసింది. కాగా ఖరీదైన ఈ హ్యాండ్ బ్యాగులను మహాసముద్రాల కాలుష్యంపై అవగాహన కలిగించేందు కోసమే తయారు చేసినట్లు బోరిని మిలానేసి సంస్థ తెలిపింది. వీటి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బును సముద్ర కాలుష్య నివారణకు వినియోగిస్తామని ఈ సంస్థ వెల్లడించింది. అయితే దీనిని ఇంతవరకు ఎవరూ ఖరీదు చేయలేదని ఆ సంస్థ పేర్కొంది. ప్రపంచలోనే అత్యంత ఖరీదైన ఈ బ్యాగును ఏ సంపన్నులు సొంతం చేసుకుంటారో వేచి చూడాలి.

# పుష్కరతుంగ... భద్రగంగ




జలాన్ని దేవతా రూపంలో తల్లిగా భావించి పూజించడం హిందువుల సంప్రదాయం. నదీస్నానాలు, కోనేటి స్నానాలు, మంగళ స్నానాలు, సముద్ర స్నానాలు... అలాగే తీర్థ యాత్రలు, పుణ్య క్షేత్రాలు దర్శనం... సమస్తం నీటితో ముడిపడి వున్నాయి. నదీ స్నానాలలో పుష్కర స్నానం పుణ్య ప్రదమని హిందువుల విశ్వాసం. సకల జీవరాశులకు ప్రధానమైన జలస్నానం ప్రాముఖ్యతను గుర్తుచేసేవే పుష్కరాలు. 'తుంగే పానీ.. గంగే స్నానే' అన్నది ఆర్యోక్తి. గంగానదిలో స్నానం చేస్తే ఎంత పుణ్యం వస్తుందో తుంగభద్ర జలాలు తాగితే అంతే పుణ్యం వస్తుందని దీనికి అర్థం! అసలు తుంగభద్ర నది ఎలా ఏర్పడిందో తెలుసుకుందాం. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి సముద్రంలో వేయగా శ్రీ మహావిష్ణువు వరాహావతారమెత్తి తన కోరలతో భూమిని సాగరం నుండి పైకెత్తి సర్వజీవులనూ రక్షించాడు. తుంగ (ఎత్తు) నుండి రావడం వల్ల తుంగానదిగానూ, హిరణ్యాక్షుని సంహరించే సమయంలో వరాహరూపుడైన విష్ణువు కుడి కోర నుండి కారిన లాలాజలం భద్రానదిగానూ ఉద్భవించాయి. పుష్కరాలు జరిగే 12 నదులలో తుంగభద్ర ఒకటి. రాష్ట్రంలో చివరి తుంగభద్ర పుష్కరాలు 2008 లో జరిగాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి తుంగభద్ర పుష్కరాలు ఇవే. నవగ్రహాల్లో ఒకటైన గురు గ్రహం సంవత్సరానికి ఒకసారి చొప్పున 12 రాశుల్లో పరిభ్రమిస్తుంటుంది. బృహస్పతి మకరరాశిలో ప్రవేశించే సమయంలో తుంగభద్ర నదికి పుష్కరాలు నిర్వహిస్తారు. ఈ పుష్కరాలు జరిగే 12 రోజుల్లో ముక్కోటి దేవతలు ఆ నదిలో కొలువై ఉంటారని, ఈ సమయంలో ఆ నదిలో స్నానమాచరించిన వారి పాపాలు తొలిగి.. పుణ్యం సిద్ధిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ప్రముఖ దేవాలయాలను తాకుతూ వెళుతున్న తుంగభద్ర..కర్ణాటక: శృంగేరి (చిక్మగుళూరు), పంపావతి దేవాలయం(కంప్లి), హరిహరేశ్వర దేవాలయం(హంపి).ఆంధ్రప్రదేశ్: రాఘవేంద్రస్వామి ఆలయం, (మంత్రాలయం), శివరామాలయం (గుంద్రేవుల).తెలంగాణ: సంతాన వేణుగోపాలస్వామి ఆలయం (వేణిసోంపురం), వైకుంఠ నారాయణ స్వామి ఆలయం (రాజోళి), సూర్యనారాయణ స్వామి ఆలయం (పుల్లూరు), జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు (అలంపూర్), సంగమేశ్వరాలయం. తుంగ, భద్ర నదులు కలసి కర్ణాటక రాష్ట్రంలోని పశ్చిమ కనుమల నుంచి ప్రవహిస్తాయి. ఈ రెండు నదులు కలిసి తుంగభద్ర నదిగా మారి.. కర్ణాటకలో కృష్ణా పరివాహక ప్రాంతం మీదుగా ప్రవహిస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కౌతాళం మండలం మేళగనూరు వద్ద ప్రవేశిస్తుంది. తెలంగాణలో జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కుట్కనూరు వద్ద తుంగభద్ర రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. అనంతరం పులికల్, రాజోళి, పుల్లూరు మీదుగా సాగుతూ నదీతీరంలో కొలువైన దేవతల పాదాలను అభిషేకిస్తూ.. సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. తుంగభద్ర నది రాష్ట్రంలో ప్రవేశించిన తర్వాత సుమారు 90 కిలోమీటర్ల మేర ప్రవహించి సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో సంగమం అవుతున్నది. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురువడంతో తుంగభద్ర నది జలకళను సంతరించుకుంది.

## చేపలో ఎన్ని పోషాకాలున్నాయో..

# తెలుసా...?

హైదరాబాద్ : చేపల పులుసే కాదు, చేపల వేపుడు కూడా అద్భుతంగానే ఉంటుంది. అయితే ఏదో ఒక రూపంలో చేపలను వారంలో కనీసం 2 లేదా 3 సార్లు తీసుకుంటే మనకు అనేక అద్భుతమైన లాభాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.వయస్సు మీద పడడం వల్ల ఎవరికైనా సహజంగానే మతిమరుపు వస్తుంటుంది. కొందరికి ఇది తీవ్రతరమై అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అలాంటి సమస్య ఉన్నవారు చేపలను తినడం వల్ల ఆ సమస్య నుంచి బయట పడవచ్చని 2016లో పలువురు అమెరికన్ సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలో వెల్లడైంది. చేపలను తినడం వల్ల మెదడు బాగా పనిచేస్తుందట. జ్ఞాపకశక్తి పెరుగుతుందని వారు చెబుతున్నారు.-చేపలను బాగా తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ కార్డియాలజీలో ఓ అధ్యయన వివరాలను ప్రచురించారు. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో ఉండే ట్రై గ్లిజరైడ్లను తగ్గిస్తాయి. దీంతో రక్తనాళాల్లో ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా, గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. -చేపలను తరచూ తినడం వల్ల



వాటిల్లో ఉండే డోపమైన్, సెరొటోనిన్ అనే హార్మోన్లు డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. నిత్యం ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళన తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. -చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. అలాగే పెద్దపేగు, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, పాంక్రియాటిక్ క్యాన్సర్ తదితర క్యాన్సర్లు రాకుండా ఉంటాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ఓ అధ్యయ వివరాలను ప్రచురించారు.

# ప్రకృతిని పరిరక్షించుకోకపోతే విపత్తులు తప్పవు

- తిండిగింజలు - 2.3 కోట్ల టన్నులు - కూరగాయలు - 2.1 కోట్ల టన్నులు - ఏటా మనం వృథా చేస్తున్న ఉత్పత్తులు (ఆహార శుద్ధీకరణ మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం...)
- పండ్లు- 1.2 కోట్ల టన్నులు - ఈ వృథా మొత్తం విలువ - 440 కోట్ల డాలర్లు (రూ. 32,329 కోట్లు)
- ఈ ఆహార వృథా ద్వారా ఉత్పత్తి అయ్యే చెత్తను కూడా పరిగణనలోకి తీసుకుంటే విలువ: 1,060 కోట్ల డాలర్లు(రూ. 77,885 కోట్లు)

**68 శాతం..** 1970 - 2016 మధ్యకాలంలో తగ్గిపోయిన క్షీరదాలు, పక్షులు, ఉభయ చరాలు, సరిసృపాలు, చేపల సంతతి

**49 శాతం..** భారత్‌లో కేవలం రెండేళ్లలోనే కాలుష్యం బారిన పడ్డ నదీ ప్రవాహాలు. ఢిల్లీలో యమున, దామన్ లోని దామన్ గంగ, ముంబైలోని మీఠీ, హరియాణాలో గగ్గర్, గంగా నదిలోని పలు ప్రాంతాలు ఇందులో ఉన్నాయి.

**భారత్‌లో క్షీణత...** క్షీరదాల సంతతిలో తగ్గుదల 12 శాతం. కప్పల వంటి ఉభయ చరాల్లో 19 శాతం క్షీణత. పక్షుల్లో 3 శాతం తగ్గుదల.

**85 శాతం..** మనిషి కోల్పోయిన చిత్తడినేలల విస్తీర్ణం

**1,000** గంగ నదీ పరీవాహక ప్రాంతంలో ఉపనదులు, ఇతర జల వనరుల ప్రవాహాన్ని అడ్డుకుంటున్న ఆనకట్టల సంఖ్య

**3** తాబేళ్ల వినాశనం విషయంలో భారత్ ర్యాంకు. చైనా, వియత్నాంలో మనకంటే ఎక్కువ విధ్వంసం జరుగుతోంది!

**82 కోట్లు** దేశంలోని 12 నదీ పరీవాహక ప్రాంతాల్లో నీటి సమస్య ఎదుర్కొంటున్న జనాభా.

**21.000** లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ (ఎల్‌పీఐ)లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా గమనిస్తున్న జంతుజాలాల సంఖ్య

**0.03 శాతం..** దేశ భౌగోళిక విస్తీర్ణంలో చిత్తడి నేలలు.

**2,500** మన జీవనదుల్లో మిగిలిన గాంజెటిక్ డాల్ఫిన్ల సంఖ్య!

**గొరిల్లాలు.. బూడిద రంగు చిలకలు** ప్రమాదం అంచుల్లోన ఉన్న జంతుజాలంలో ఇవి రెండు మాత్రమే. ఇంకా అనేకం ఉన్నాయి.

హరివిల్లులో ఏడు రంగుల స్థానంలో ఒక రంగు మాత్రమే ఉంటే? భూమ్మీద తెల్లటి పూలు మాత్రమే పూస్తే? పండ్లు అన్నింటి రుచి ఒకేలా ఉంటే? అబ్బే... ఏం బాగుంటుంది అంటున్నారా? నిజమే. అన్నీ ఒకేలా ఉంటే బోర్ కొట్టేస్తుంది! వైవిధ్యం అనేది మనసుకు ఆనందం కలిగిస్తుంది! ప్రయోజనాలూ బోలెడు! కానీ.. ఈ విషయం మనిషికి పూర్తిగా అర్థమైనట్లు లేదు. ఎందుకంటే.. మన మనుగడనే ప్రశ్నార్థకం చేస్తుందని తెలిసినా... వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్ తదితరాల పేరుతో.... అడవులు, నదులు, సరస్సులు, నేలలను నాశనం చేస్తూనే ఉన్నాడు! వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) సిద్ధం చేసిన లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ -2020 చెబుతున్నది ఇదే! కోవిడ్ మహమ్మారి విజృంభణ కొనసాగుతూనే ఉంది. కోట్ల కేసులు.. లక్షల్లో మరణాలు... ఆర్థిక వ్యవస్థ ఛిద్రం.. ఉద్యోగాల కోత. ఇలా ఎన్నెన్నో సమస్యలకు ఒక వైరస్ కారణమైందంటే ఆశ్చర్యం అనిపించక మానదు. కానీ.. కోట్ల సంవత్సరాలపాటు జంతువుల్లో నిక్షేపంగా బతికిన ఈ వైరస్‌లు ఈ మధ్య కాలంలో మనిషికి ఎందుకు సంక్రమిస్తున్నాయో.. కారణమేమిటో మీరెప్పుడైనా ఆలోచించారా? హెచ్1ఎన్1 కానివ్వండి, చికెన్ గున్యా కానివ్వండి. స్వైన్‌ఫ్లూ కానివ్వండి అన్నీ జంతువుల నుంచి మనిషికి సోకిన వ్యాధులే. ఇప్పుడు కోవిడ్%--%19 కూడా. మనిషి ఎప్పుడైతే అటవీ సంపదను తన స్వార్థం కోసం విచ్చలవిడిగా వాడటం మొదలుపెట్టాడో అప్పటి నుంచే ఈ సమస్య కూడా పెరగడం మొదలైందని అంటారు నిపుణులు.ప్రకృతిని, జీవజాలాన్ని పరిరక్షించుకోవడం ఇప్పటికైనా నేర్చుకోకపోతే కోవిడ్%--%19 తరహా విపత్తులు మరిన్ని ఎదుర్కోక తప్పదని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ తన లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ %--%2020లో స్పష్టం చేసింది. రెండేళ్లకు ఒకసారి విడుదల చేసే లివింగ్ ప్లానెట్ రిపోర్ట్‌ను ఈసారి దాదాపు 125 మంది నిపుణులు కలిసి సిద్ధం చేశారు. 1970 నుంచి 2016 మధ్యకాలంలో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 21 వేల క్షీరదాలు, పక్షులు, జలచరాలు, సరిసృపాలు సంతతిని పరిశీలిస్తూ సిద్ధం చేసిన ఈ నివేదిక దాదాపు 164 పేజీల నిడివి ఉంది. ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూడబ్ల్యూఎఫ్ పరిశీలించిన వాటిల్లో మూడింట రెండు వంతుల జంతుజాలం క్షీణావస్థలో ఉంది. మొక్కల విషయానికొస్తే... ప్రతి ఐదింటిలో ఒకటి అంతరించిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు నివేదిక చెబుతోంది. గత ఏడాది ఉష్ణమండల ప్రాంతాల్లోని అడవులనే పరిగణనలోకి తీసుకుంటే.. ఆరుసెకన్లకు రెండు ఎకరాల చొప్పున నష్టపోయామని నివేదిక తెలిపింది. అడవులు నరికివేసి వ్యవసాయం చేయడం మొదలుకొని నదీజలాల కాలుష్యంతో జలచరాలకు ముప్పు తేవడం వరకూ అన్నింటి ఫలితంగా భూమి ఇప్పుడు అత్యవసర సాయం కోరుతూ ఆక్రందనలు చేస్తోందని వివరించింది. ఈ పరిస్థితిలో ఏమాత్రం మార్పు లేకపోతే ఇంకో పదేళ్లలో సరిచేసుకునేందుకు వీలు కానంత పెద్ద ప్రమాదంలో పడతామని హెచ్చరించింది. అయితే ఇప్పటికైనా పరిస్థితి మించిపోలేదని, దేశాలన్నీ కలిసికట్టుగా పచ్చ'ధనం' పండిస్తే.. వినియోగం విషయంలో మనల్ని మనం మార్చు కోగలిగితే భూమి మరికొన్ని కాలాలపాటు పచ్చగా ఉండేందుకు అవకాశం లేకపోలేదని చెబుతోంది ఈ నివేదిక.

**ఇవీ కారణాలు** భూ వినియోగంలో మార్పులు. అటవీ విస్తీర్ణం వేగంగా తగ్గిపోతూ ఉండటం, జంతుజాలాల ఆవాస యోగ్య ప్రాంతాలు కుంచించుకుపోవడం జీవవైవిధ్యం తగ్గుదలకు ఒక కారణం. ప్రకృతి వనరుల విచ్చలవిడి వాడకం రెండో కారణం. ఇన్వేసివ్ స్పీషీస్ (ఇతర జీవావరణాల నుంచి వచ్చిన జంతువులు, పక్షులు, మొక్కలు) మూడో కారణం. నాలుగవ, ఐదవ కారణాలుగా కాలుష్యం, వాతావరణ మార్పులను పేర్కొనవచ్చు. భారత్‌తోపాటు ఆసియా పసిఫిక్ ప్రాంతంలో జీవ వైవిధ్యతలో తగ్గుదలకు ప్రధానంగా వాటి ఆవాస ప్రాంత నష్టం కారణం కాగా.. ఇన్వేసివ్ స్పీషీస్, వ్యాధులు, అతి వాడకం ఇతర కారణాలుగా కనిపిస్తున్నాయి. భారత్‌లో నగరీకరణ, వ్యవసాయ కార్యకలాపాలు, కాలుష్యం వంటి కారణాల వల్ల చిత్తడి నేలలు దాదాపు లేకుండా పోయాయని లివింగ్ ప్లానెట్ ఇండెక్స్ రిపోర్ట్ స్పష్టం చేసింది. అటవీ ప్రాంతాలు తగ్గడంతో జంతు సమూహాల్లోని సంఖ్య కూడా తగ్గిపోతోందని, ఇది కాస్తా సంతానోత్పత్తిపై ప్రభావం చూపడంతోపాటు వ్యాధులు ప్రబలేందుకు కారణమవుతోందని ఈ నివేదిక తెలిపింది. గత ఏడాది భారత్‌లో అటవీ భూములను ఇతర అవసరాల కోసం మళ్లించాలన్న అభ్యర్థనలు దాదాపు 240 వరకూ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాగా.. సుమారు 99 శాతం ప్రతిపాదనలకు అనుమతి లభించిందని ఈ నివేదిక తెలిపింది.

**సమీకృత విధానంతోనే పరిష్కారం...** వేగంగా తగ్గిపోతున్న జీవవైవిధ్యాన్ని పునరుద్ధరించాలన్నా, తద్వారా మానవ మనుగడను మరింత సుస్థిరం చేసుకోవాలన్నా ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయాల్సిందే. ఆహార ఉత్పత్తిని, వాణిజ్యాన్ని మరింత ప్రకృతి అనుకూలమైన పద్ధతుల్లో చేపట్టడం ఇందులో ఒకటి మాత్రమే. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అవుతున్న ఆహారంలో కనీసం మూడో వంతు వృథాగా చెత్తబుట్టల్లోకి చేరుతుండటం జీవవైవిధ్యానికి ఏమాత్రం మంచిది కాదు. ఈ వృథా కారణంగా గాల్లోకి చేరుతున్న విషవాయువులు వైమానిక రంగ ఉద్గారాల కంటే ఎక్కువగా ఆరు శాతం వరకూ ఉండటం గమనార్హం. ఆహార రంగం ద్వారా వెలువడుతున్న విషవాయువుల్లో 24 శాతం సరఫరా నష్టాలు, వినియోగదారులు వృథా చేయడమేనని నివేదిక తెలిపింది.ఈ నష్టాలన్నింటినీ తగ్గించుకోగలిగితే జీవవైవిధ్యం పెంపునకు తోడ్పడినట్లే. భారత్ విషయానికి వస్తే.. ఉత్పత్తి అవుతున్న ఆహారంలో వృథా అవుతున్నది దాదాపు 40 శాతం. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటివి ఈ నష్టాన్ని 10 నుంచి 15 శాతంగా మాత్రమే చెబుతున్నా అంతర్జాతీయ సంస్థలు 40 శాతంగా లెక్కవేస్తున్నాయి. జంతుజాలాన్ని, ప్రకృతిని పరిరక్షించడం జీవవైవిధ్యం కోసం కీలకమైనప్పటికీ కేవలం ఈ చర్యల ద్వారా మాత్రమే పరిస్థితిని పారిశ్రామిక విప్లవం మునుపటి స్థాయికి తీసుకువెళ్లలేమని వీటికి ఇతర అంశాలూ కూడా జోడిస్తేనే మేలు జరుగుతుందని ఈ నివేదిక స్పష్టం చేసింది.



# 15 నిమిషాల నడక.. లక్ష కోట్ల డాలర్ల ఆదా

- ఉద్యోగుల్లో ఆరోగ్య సమస్యలు, ఆకస్మిక మరణాలు దూరం
- 15 నిమిషాల వాకింగ్‌తో ఏటా లక్ష కోట్ల డాలర్ల మిగులు
- 'రాండీ యూరోప్' సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడి
- బద్ధకిస్తే రోగాలకు 'టులెట్' బోర్డు పెట్టినట్లేనని హెచ్చరిక..



**హైదరాబాద్:** 'ఆరోగ్యమే మహా భాగ్యం..' అని పెద్దలు ఊరికే అనలేదు. ప్రపంచంలో వెలకట్టలేని వాటిల్లో ఆరోగ్యానిది మొదటి స్థానం. అలాంటి ఆరోగ్యాన్ని పొందడానికి వ్యాయామం తప్పనిసరి. వ్యాయామం చేస్తూ చురుకైన జీవనశైలి పాటిస్తున్న ఉద్యోగులకు దీర్ఘాయువు సొంత మవడమే కాదు, అతని కుటుంబం, పని చేసే సంస్థ, దేశ ఆర్థికాభివృద్ధికి ప్రత్యక్షంగా దోహదపడతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రజల ఆరోగ్యం ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని మరోసారి పునరుద్ఘాటించింది. మనదేశంలోని విద్యావంతుల్లో అధిక శాతం కూర్చుని పనిచేసేందుకు ఎక్కువగా ఇష్టపడతారు. ఆలోచన మంచిదే అయినా.. దీర్ఘకాలం వ్యాయామానికి, వాకింగ్‌లకు దూరంగా ఉండటం వల్ల శరీరంలో జబ్బులకు 'టులెట్' బోర్డు పెట్టినట్లేనని, ఇప్పుడున్న ఉరుకుల పరుగుల జీవితంలో ఉద్యోగులను రోగాలు చుట్టుముట్టేందుకు ఎంతోకాలం పట్టడంలేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్న జబ్బు వచ్చి ప్రైవేటు ఆసుపత్రిలో చేరితే.. అంతవరకు సంపాదించింది క్షణాల్లో కరిగిపోతున్న ఉదంతాలు రోజూ చూస్తున్నాం.. రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రభుత్వ, ప్రైవేటు, ఐటీ రంగాల్లో పనిచేసే లక్షలాది మందిలో అధిక శాతం కంప్యూటర్ల మీదనే ఆధారపడి పనిచేస్తున్నారు. ఇలాంటి వారందరికీ ఈ సర్వే ఓ మేలుకొలుపు లాంటిదని వైద్యులు సూచిస్తున్నారు. పావుగంట నడిస్తే.. అన్ని రోగాలను దూరం పెట్టినట్లేనని స్పష్టంచేస్తున్నారు.

**ప్రాణాలు..పైసలు భద్రం :** ఈరోజుల్లో ఆసుపత్రికి వెళ్తే.. ఒక మనిషి జీవిత సంపాదనే కాదు, అతని ఆస్తులు అమ్ముకున్నా.. క్షేమంగా వస్తాడన్న గ్యారెంటీ ఉండటం లేదు. చికిత్స కంటే నివారణ మేలు అన్న మాట ప్రకారం.. రోగాలు వచ్చాక జాగ్రత్త పడటం కంటే దానికి దూరంగా ఉండేలా ప్రతీరోజూ అదనంగా 15 నిమిషాలు నడవాలని సర్వే చెబుతోంది. దానివల్ల ప్రతీ ఉద్యోగి పనితీరులో మెరుగైన ప్రదర్శన కనిపిస్తున్నట్లు కూడా గుర్తించింది. ఇలా రోజూ వాకింగ్, జాగింగ్ చేసే వారు ఆసుపత్రులకు తక్కువగా వెళ్తున్నారని, తద్వారా తమ ఆరోగ్యాన్ని, ఆర్థిక స్థితిని భద్రంగా ఉంచుతూ దీర్ఘాయువులుగా జీవిస్తున్నారని గమనించింది. 18 ఏళ్ల నుంచి 64 ఏళ్ల మధ్యవారిలో రోజుకు 15 నిమిషాలు నడవడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఏటా 100 బిలియన్ డాలర్లు అంటే మన లక్ష కోట్ల డాలర్లు ఆదా అవుతాయని ప్రకటించింది. మన కరెన్సీలోకి మారిస్తే.. దీని విలువ దాదాపు రూ.73 లక్షల కోట్ల మేర ఉంటుందని తెలిపింది.

**30 శాతం బద్ధకస్తులే.. :** ఇక ప్రపంచవ్యాప్తంగా ప్రతీ 100 మందిలో ఎలాంటి శారీరక శ్రమ లేకుండా దాదాపు 30 మంది గడుపుతున్నారని సర్వే గుర్తించింది. అయితే, వీరిలో చాలామంది పనిచేయలేని బద్ధకస్తులు కాదు.. ఐటీ, ప్రైవేటు ఉద్యోగ జీవితాల వల్ల వ్యాయామానికి దూరంగా ఉన్నారు. వీరిలో ఏటా 50 లక్షల మంది వ్యాయామానికి దూరంగా ఉండటం వల్ల తలెత్తిన ఆరోగ్య సమస్యలతోనే మరణిస్తున్నారని సర్వే తేల్చిచెప్పింది. ఈ లెక్కన రాష్ట్రంలోని హైదరాబాద్‌తోపాటు జిల్లాల్లో కదలకుండా పనిచేసే ఉద్యోగులు మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైందని వైద్యులు సూచిస్తున్నారు. లాక్‌డౌన్ తర్వాత ఈ ముప్పు మరింత

# వెదురు కంజి టేస్టే వేరబ్బా..!

**ముంచంగిపుట్టు(అరకు):** కూరగాయల్లో ఎన్నో రకాలుంటాయి. కానీ మన్యంలో లభించే వెదురు నుంచి తీసిన చిగురు కూర రుచి వేరు అంటున్నారు గిరిజనులు. దీనిని వెదురు కొమ్ములు, వెదురు కంజి అని కూడా పిలుస్తారు. వెదురు కంజి కూర వాహ్వా.. అంటూ లొట్టలేసుకుంటున్నారు. ప్రస్తుతం మన్యంలోని మండల కేంద్రాల్లో హాట్ కేకుల్లా వెదురు కంజి అమ్మకాలు జరుగుతున్నాయి. అటవీ కొండ ప్రాంతాల్లో ఉన్న వెదురు బొంగు నుంచి లేత వెదురును తీసి చిగురును సేకరిస్తారు. దానిని శుభ్ర పరిచి ముక్కలుగా చేస్తారు. వాటిని గిరిజనులు మండల కేంద్రాలకు తెచ్చి వాటాల రూపంలో రూ.20 నుంచి రూ.40 లు వరకు విక్రయిస్తారు.వెదురు కంజిని రెండు రకాలుగా కూర తయారీకి వినియోగిస్తారు. పచ్చి వెదురు కంజిని ఓ రకంగా, ఎండబెట్టి మరో విధంగా కూర తయారీకి వాడతారు. పచ్చిగా ఉన్నప్పుడు అప్పటికప్పుడు కూర తయారు చేసుకోవాలి. ఎండబెడితే ఏడాది కాలంలో ఎప్పుడైనా కూర వండుకోవచ్చు. వేపుడు, పచ్చడి, పులుసు వంటి రకాలుగా కూరను తయారు చేసుకుని చాలా ఇష్టంగా తింటారు. ముఖ్యంగా కూర తయారు చేసే ముందు రెండు మూడు సార్లు వెదురు కంజిని బాగా కడగాలి. అప్పుడే వెదురు కంజిలో ఉండే చేదు పోతుంది. వెదురుకంజిని బాగా ఉడకబెట్టి దాని కషయాన్ని తాగితే శరీరానికి మంచి చలువ చేస్తుందని గిరిజనులు చెబుతున్నారు. మధుమేహం, కఫం, మూల వ్యాధి నివారణకు ఆయుర్వేదపరంగా ఎంతో ఉపశమనం ఇస్తుంది. కడుపులో నులి పురుగును తొలగిస్తుంది. గాయం మానేందుకు వెదురు కంజిని పేస్ట్‌గా చేసి గాయంపై రాస్తారు.మారుమూల గిరిజనులు పాము, తేలు కాటుకు ఔషధంగా సైతం దీనిని వినియోగిస్తున్నారు.







# వాట్సప్ స్టేటస్ ని సీక్రెట్ గా చూడండి




వాట్సప్ వినియోగదారుల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లు తీసుకొస్తుంది. ఈ కొత్తగా తెచ్చిన ఫీచర్లు అనేవి చాలా మందికి తెలియదు. ఇప్పుడు మనం అలాంటి వాటిలో ఒక దాని గురుంచి తెలుసుకుందాం. మనం రోజు నిత్యం మనకు నచ్చిన ఫోటోలు, వీడియోలు, ఇతర వాటిని మన వాట్సాప్ స్టేటస్ లో అప్డేట్ చేస్తూ ఉంటాం. తర్వాత మన స్టేటస్ ని ఎంత మంది చూసారో కూడా చూస్తూ ఉంటాం. కానీ ఇక్కడే ఒక చిన్న ట్రిక్ ఉంది. మనకు కళ్లకు కనిపించేదంతా నిజం కాదు.. మీరు స్టేటస్ చుసిన వాళ్లు కాకుండా ఇతరులు కూడా మీ స్టేటస్ ని చూస్తూ ఉంటారు. అలాగే మీరు కూడా ఈ చిన్న ట్రిక్ ద్వారా ఇతరుల వాట్సప్ స్టేటస్ ని సీక్రెట్ గా చూడవచ్చు. అయితే మీరు ముందుగా మీ వాట్సప్ ని ఓపెన్ చేసాక మీ వాట్సాప్ సెట్టింగులకు వెళ్ళండి. అక్కడ మీకు అకౌంట్ అనే ఒక ఆప్షన్ ఉంటుంది.. ఇప్పుడు దాన్ని క్లిక్ చేయండి. అందులో మీకు ప్రైవసీ అనే ఒక ఆప్షన్ కనిపిస్తూ ఉంటుంది.. దాన్ని క్లిక్ చేయండి. ఇప్పుడు మీకు కనిపిస్తున్న రీడ్ రిసిప్ట్ ఆన్ చేసి ఉంటె ఆఫ్ చేయండి. ఆ ఆప్షన్‌ను ఆఫ్ చేస్తే మీరు స్టేటస్ చూసినట్లు అవతలి వ్యక్తికి తెలియదు. అయితే ఇక్కడ మీకు చిన్న సమస్య కూడా ఉంది. రీడ్ రిసిప్ట్ ఆఫ్ చేయడం ద్వారా మీ స్టేటస్‌లు ఎవరెవరు చూశారనేది కూడా మీకు తెలియదు. ఇలా చేయడం ద్వారా.. అవతలి వ్యక్తి స్టేటస్ చూసినవారి లిస్ట్‌లో మీ పేరు రాకుండా చేయొచ్చు. దీని ద్వారా మీరు మీ మిత్రులు పంపిన పోస్టులు చదివిన

# మనిషి ఎక్కువ గంటలు నిద్రపోతే మంచిదా..

గాఢ నిద్రపోతే మంచిదా? వెలుగులోకి సంచలన నిజాలు



నిద్ర అనేది మనిషికి చాలా అవసరం. తిండి లేకుండా రెండు మూడు రోజులు అయినా ఉండొచ్చు కానీ.. నిద్ర లేకుండా ఒక్క రోజు కూడా ఉండలేం. మనిషికి నిద్ర అనేది అంత ముఖ్యం. మనిషి నిద్ర మీదనే అతడి ఆరోగ్యం కూడా ఆధారపడి ఉంటుంది. నిద్ర తక్కువయినా.. నిద్రలేమి సమస్య ఉన్నా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. మనిషి హుషారుగా ఉండదు. యాక్టివ్‌గా పనిచేయలేడు. నిజానికి రోజులో ఎంత సేపు నిద్రపోవాలి అనేదానిపై ఇప్పటి వరకు స్పష్టత లేదు. ఒక్కొక్కరు ఒక్కోవిధంగా చెబుతారు. కొందరు రోజులో కనీసం 8 గంటలు నిద్రపోవాలి అంటారు. ఇంకొందరు ఎంత సేపు నిద్రపోయాం అన్నది కాదు.. ఎంత ప్రశాంతంగా.. హాయిగా నిద్రపోయాం అనేది ముఖ్యం అంటారు. తాజాగా యూఎస్‌కు చెందిన రీసెర్చర్స్ కూడా నిద్రకు సంబంధించిన కొన్ని కీలక విషయాలను ఐసైన్స్ అనే జర్నల్‌లో ప్రచురించారు. వాళ్లేమంటారంటే.. ఎంత సేపు నిద్రపోయాం అనేది కాదు.. ఎంత గాఢంగా నిద్రపోయాం అనేది ముఖ్యం అట. అంటే.. క్వాంటిటీ ఆఫ్ స్లీప్ కాదు.. క్వాలిటీ ఆఫ్ స్లీప్ అనేది ముఖ్యం అన్నమాట. చాలామంది న్యూరోలాజికల్‌కు సంబంధించిన సమస్యలతో బాధపడుతుంటారు. దానికి కారణం నిద్రలేమీ అని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. రోజూ గాఢనిద్రలోకి జారుకునే వాళ్లకు.. సైకలాజికల్‌గా స్ట్రాంగ్‌గా ఉంటారట. న్యూరోడీజనరేటివ్ కండిషన్స్ అస్సలు ఉండవట. కొందరికి అస్సలు నిద్రపట్టదు.. కొందరికి పడుకోగానే నిద్రపడుతుంది. దీనిపై కూడా పరిశోధకులు ఏమంటున్నారంటే.. జన్యుశాస్త్రం ప్రకారం.. నిద్ర అనేది ఒక్కొక్కరికి ఒక్కోలా పడుతుందట. ప్రతి ఒక్కరిలోనూ వారి జీన్స్ ఆధారంగా నిద్ర పడ్డే విషయంలోనూ తేడాలు ఉంటాయని ఈ స్టడీలో పాల్గొన్న న్యూరాలజిస్ట్ లూయిస్ పసెక్ తెలిపారు. నిద్ర విషయంలో మెదడు కొన్ని స్లీప్ టాస్క్‌లను నిర్వహిస్తుంది. అలాగే స్లీప్ సైకిల్స్‌ను ఫాలో అవుతుంటుంది. ఒక మనిషి నిద్రపోవాలంటే.. మెదడు ఒకేసారి చాలా టాస్క్‌లను పర్‌ఫార్మ్ చేయాల్సి ఉంటుంది. అప్పుడే మనిషికి నిద్రవస్తుంది. మనిషి నిద్ర నుంచి మేల్కోవాలన్నా కూడా మెదడులోని చాలా పార్ట్స్ ఒకేసారి పని చేయాల్సి ఉంటుంది. ఒకవేళ.. మెదడు అన్ని టాస్క్‌లను ఒకేసారి పర్‌ఫార్మ్ చేయలేనప్పుడు నిద్ర రావడం కష్టం. బ్రెయిన్‌లోని కొన్ని పార్ట్స్ దెబ్బతిన్నా.. నిద్ర రావడం కష్టంగా మారుతుంది.. అలాగే క్వాలిటీ నిద్ర అనేది గగనం అవుతుంది. అప్పుడే నిద్రలేమి సమస్య ఏర్పడుతుంది. అంటే.. మెదడుకు అనారోగ్యం కలిగింది అంటే.. ఆ ఎఫెక్ట్ ఖచ్చితంగా నిద్ర మీద పడుతుంది. అందుకే.. బ్రెయిన్ డిజాస్టర్స్‌కు సరైన ట్రీట్‌మెంట్ తీసుకోగలిగితే.. సరికొత్త ట్రీట్‌మెంట్ విధానాలను తీసుకొస్తే.. రాత్రి పూట నిద్రపోవడానికి స్లీపింగ్ పిల్స్ వేసుకోవాల్సిన అవసరం లేకుండానే సహజంగా నిద్రపోవచ్చని జర్నల్‌లో స్పష్టం చేశారు.

# ఆహార భద్రత... అందరి వ్యవహారం



తిండి కలిగితే కండ కలదోయ్ అని మహాకవి గురుజాడ అప్పారావు చాలా తేలికగా చెప్పేశారు గానీ.. ఈ కాలంలో తిండి ఒక్కదానితోనే కండలు వచ్చేయవు. ఆ కండలతో కలిసి ఆరోగ్యమూ సమకూరాలంటే.. ఏం తింటున్నాం? ఎలా తింటున్నాం? ఎప్పుడు.. ఎక్కడ తింటున్నామన్నదీ ముఖ్యం. అవగాహన లోపం కొంత.. కాలుష్యం మరికొంత కలిసి.. ఆహారం కారణంగా కొన్ని అనారోగ్య సమస్యలను తెలియకుండానే చవిచూస్తున్నాం.

**ఆహార భద్రత... అందరి వ్యవహారం :** ఆహార భద్రత దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ 2019లో మొదలుపెట్టింది. తినే తిండి వల్ల కలిగే నష్టాలపై, రాగల ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, తద్వారా మానవ ఆరోగ్యానికి, ఆహార భద్రతకు, ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయానికి, పర్యాటకానికి సాయపడటం లక్ష్యం. గతేడాది అడిస్ అబాబా, జెనీవాలో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లో 'ఆహార భద్రత–భవిష్యత్తు' అనే అంశంపై చర్చలు జరిగాయి. మేలైన ఆహారం తగినంత అందరికీ లభించడం వెనుక సామాజిక ఆర్థిక కారణాలు ఉండవచ్చుగానీ, దీని ప్రభావం మాత్రం అందరిపై ఉంటుందని డబ్ల్యూహెచ్ఓ స్పష్టం చేస్తోంది. అందుకే ఈ ఏడాది 'ఆహార భద్రత.. అందరి వ్యవహారం' అనే ఇతివృత్తంతో కార్యక్రమాలను రూపొందించింది. మనం తినే ఆహారం సురక్షితంగా ఉండేందుకు, మన ఆరోగ్యాన్ని పాడుచేయకుండా ఉండేందుకు పొలంలోని రైతు మొదలుకొని, విధానాలు రూపొందించే ప్రభుత్వాధినేతల వరకూ ప్రతి ఒక్కరు తమదైన పాత్ర పోషించాలని డబ్ల్యూహెచ్ఓ చెబుతోంది. ఫలితంగా కలుషిత ఆహారం తినడం వల్ల వచ్చే వ్యాధుల భారం తగ్గి సమాజం అభివృద్ధి చెందుతుందని అంచనా.

**వీటితో ఆరోగ్యానికి చేటు :** ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలిగేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్న జీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరువులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉప యోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే. సాల్మ నెల్లా, కాంపీలోబ్యాక్టర్, ఈ –కోలీ వంటి బ్యాక్టీరియా ఏటా కొన్ని కోట్ల మందిని అస్వస్థులుగా చేస్తోంది. ఈ బ్యాక్టీరియా కారణంగా తలనొప్పి, వాంతులు, తల తిరగడం, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. గుడ్లు, కోళ్లు, జంతు సంబంధిత ఆహారం ద్వారా సాల్మనెల్లా బ్యాక్టీరియా వ్యాపిస్తుంది. కాంపీలోబ్యాక్టర్, ఈ–కోలి పచ్చిపాలు, సక్రమంగా వండని కోళ్ల ఉత్ప త్తులు, నీటి ద్వారా వ్యాపిస్తాయి. పూర్తిగా ఉడికించని సముద్రపు ఉత్పత్తుల ఆహారం ద్వారా హెపటైటిస్– ఏ వైరస్ వేగంగా వ్యాపించడమే కాకుండా.. కాలేయ వ్యాధికి కారణమవుతుంది. కొన్ని రకాల పరాన్నజీవులు చేపల ద్వారా, మరికొన్ని ఇతర ఆహార పదార్థాల ద్వారా వ్యాపిస్తాయి. ఆహార పదార్థాలను ఎక్కువ కాలం నిల్వ చేయడం వల్ల లేదా తేమ ఎక్కువ ఉన్న చోటనిల్వ చేయడం వల్ల వచ్చే బూజు (అఫ్లాటాక్సిన్)తోపాటు అనేక ఇతర సహజసిద్ధమైన రసాయనాలు కూడా మన ఆహారాన్ని కలుషితం చేస్తాయి. ఈ విషపదార్థాలు దీర్ఘకాలం శరీరంలోకి పోతే రోగ నిరోధక వ్యవస్థ దెబ్బతింటుంది. శరీరంలో పోగుపడే వాతావరణంలోని కాలుష్యాలు పాలీక్లోరినేటెడ్ బైఫినైల్స్, డయాక్సిన్స్‌లు జంతువుల ద్వారా మన శరీరాల్లోకి చేరుతున్నట్లు తెలుస్తోంది. ఇవి పునరుత్పత్తి వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. సీసం, కాడ్మియం, పాదరసం వంటి విషతుల్యమైన రసాయనాలు కూడా ఆహారం ద్వారా శరీరంలోకి ప్రవేశించి మూత్రపిండాలు దెబ్బతినేందుకు కారణమవుతున్నాయి.

**ఇలా చేస్తే ఆరోగ్యానికి మేలు** మీ ఇంట్లో ఫ్రిడ్జ్ ఉందా? మీ ఆహారం మీకు సమస్యలు సృష్టించకుండా ఉండేందుకు దీన్ని తగిన రీతిలో వాడుకోవడం చాలా అవసరమని చెబుతోంది జాతీయ పోషకాహార సంస్థ. ఇంకా ఏం సూచిస్తోందంటే.. వండిన, వండని ఆహార పదార్థాలను రిఫ్రిజిరేటర్‌లో వేర్వేరుగా ఉంచాలి. ఆకుకూరలను నిల్వచేసే ముం దే.. వాటి వేళ్లను తొలగించి శుభ్రంగా కడిగి ఉంచడం మేలు. కోడిగుడ్లను మూత ఉన్న కాగితపు అట్ట డబ్బాలో ఉంచి నిల్వ చేయాలి. వండిన ఆహార పదార్థాలను నాలుగు రోజుల కంటే ఎక్కువ ఉంచరాదు. మూతతో కూడిన చిన్నచిన్న పాత్రల్లోనే వండిన ఆహారాన్ని ఉంచాలి. వండిన ఆహార పదార్థాలను కూడా గది ఉష్ణోగ్రతలో ఆరు గంటల కంటే ఎక్కువ సమయం ఉంచకూడదు. ఫ్రిడ్జ్‌లో నిల్వచేసిన పదార్థాలను తినే ముందు వేడి చేసుకోవడం అవసరం. ఆహారం వండే క్రమంలో ఇతర కాలుష్యాలేవీ అందులోకి చేరకుండా చూడాలి. అన్నింటికంటే ముఖ్యం.. ఆహా రం వండే ముం దు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. నిల్వ ఉన్న నీటితో కాకుండా.. నల్లా కింద చేతులు పెట్టి సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. కాయగూరలు, పండ్లను తినేముందు కూడా శుభ్రంగా నీటితో కడుక్కోవాలి. ఆహారం వండేటప్పుడు వీలైనంత మేరకు శుభ్రమైన నీటినే వాడాలి. సురక్షితమైన మంచినీటి వ్యవస్థ లేనప్పుడు ఆ నీటిని మరిగించి వాడొచ్చు. వంటపాత్రలోకి నీరు పోసేందుకు విడిగా గ్లాసుల్లాంటివి వాడటం మేలు. ఇల్లు, వంటగది శుభ్రంగా ఉంచుకోవాలి.

# పనస వ్యర్థాలతో అల్ట్రాకెపాసిటర్లు



పనసపండులో మనం తినేది పిసరంతైతే.. వృథాగా పారబోసేది బోలెడంత. అయితే ఆస్ట్రేలియా యూనివర్శిటీ శాస్త్రవేత్తలు ఈ వ్యర్థానికి కొత్త అర్థం చెప్పారు. పనసతోపాటు దీని తోబుట్టువుగా భావించే డ్యూరియన్ పండు వ్యర్థాలను విద్యుత్తును నిల్వ చేసుకోగల అల్ట్రా కెపాసిటర్లుగా మార్చవచ్చునని వీరు ప్రయోగాత్మకంగా నిరూపించారు. అల్ట్రా కెపాసిటర్లకు, బ్యాటరీలకు కొంచెం తేడా ఉంటుంది. రెండింటిలోనూ విద్యుత్తును నిల్వ చేసుకోవచ్చుగానీ.. అల్ట్రా కెపాసిటర్లలో విద్యుత్తు విడుదల చాలా వేగంగా జరిగిపోతుంది. అంతే వేగంగా ఛార్జ్ కూడా అవుతుంది. వీటితో కొన్ని సెకన్లలోనే మన ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేసుకోవచ్చు. పనస, డ్యూరియన్ పండ్ల వ్యర్థాలను తాము ముందుగా కార్బన్ ఏరోజెల్‌గా మార్చామని, ఈ ఏరోజెల్ సాయంతో ఎలక్ట్రోడ్‌లను నిర్మించి పరీక్షించినప్పుడు ఆశ్చర్యకరమైన ఫలితాలు లభించాయని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త విన్సెంట్ జేమ్స్ తెలిపారు.ఇప్పటికే మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అల్ట్రా కెపాసిటర్ల కంటే పనస, డ్యూరియన్ పండు వ్యర్థాలతో చేసిన అల్ట్రా కెపాసిటర్ల సామర్థ్యం చాలా ఎక్కువగా ఉన్నట్లు పరీక్షల్లో తేలిందని చెప్పారు. ఈ కొత్త అల్ట్రా కెపాసిటర్లను చాలా చౌకగా తయారు చేసుకోవచ్చు కాబట్టి.. ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను చౌకగా రీఛార్జ్ చేసుకునేందుకు ఇవి బాగా ఉపయోగపడతాయని విన్సెంట్ గోమ్స్ వివరించారు. భూతాపోన్నతి నేపథ్యంలో వాతావరణ మార్పులను అడ్డుకునేందుకు సంప్రదాయేతర ఇంధన వనరులను మరింత సమర్థంగా ఉపయోగించుకునేందుకు ఈ కొత్త అల్ట్రా కెపాసిటర్లు ఎంతో ఉపయోగపడతాయని విన్సెంట్ గోమ్స్ చెప్పారు.

# భారత పౌరులుగా పాకిస్తానీలు

కచ్ జిల్లా కలెక్టర్లకు అధికారం ఉందని ప్రకటన తెలిపింది. ఇప్పటి వరకు విదేశీ శరణార్థులు 1,167 మందికి పౌరసత్వం ఇచ్చినట్లు పేర్కొంది. వికసిత్ భారత్ కల సాకారానికి అందరితో కలిసి పనిచేయాలని ప్రస్తుతం పౌరసత్వం పొందిన వారికి మంత్రి పిలుపునిచ్చారు. భారత అభివృద్ధి పథంలో భాగస్వాములవుతారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. భారత పౌరసత్వం పొందిన వారందరినీ ప్రధాన స్రవంతిలో భాగం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని మంత్రి తెలిపారు. పాక్, అఫ్గన్, బంగ్లాలో మతపరమైన వివక్షను ఎదుర్కొని వలస వచ్చిన మైనారిటీలకు సులువుగా, వేగంగా ఇక్కడి పౌరసత్వం ఇచ్చేందుకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పాకిస్థాన్, అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్ల నుంచి వచ్చిన ముస్లిమేతర మైనారిటీలకు పౌరసత్వం ఇవ్వడం కోసం ఉద్దేశించిన 'పౌరసత్వ సవరణ చట్టం-2019ని కేంద్ర ప్రభుత్వం మార్చి 11న అమల్లోకి తీసుకొచ్చింది. దీని కింద హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు, క్రిస్టియన్లకు ఇక్కడి పౌరసత్వం లభించనుంది.

# కవిత అరెస్ట్ ఎఫెక్ట్

రాజకీయాల్లో సానుభూతిది తిరుగులేని అస్త్రం. తెలంగాణ కోసం కొట్లాడిన కేసీఆర్ ఫ్యామిలీని ఇలా కేసులతో ఇబ్బంది పెడుతున్నారని వారికి మద్దతుగా ఉండేలా అందర్నీ ఏకం చేయగలిగితే ఓట్ల వెల్లువ వస్తుందన్న ఆలోచనతో బీఆర్ఎస్ నేతలు ఉన్నారు. కవితను ఈడీ కస్టడీకి పంపించారు. మనీలాండరింగ్ కేసు కాబట్టి బెయిల్ దొరకడం చాలా కష్టమని అంటున్నారు. అయితే మహిళ కాబట్టి న్యాయస్థానాలు కస్టడీ పూర్తయిన తర్వాత బెయిల్ ఇచ్చే అవకాశాలనూ కొట్టి పారేయలేమంటున్నారు. అయితే బెయిల్ వచ్చినా రాకపోయినా అరెస్ట్ అంటూ జరిగింది కాబట్టి సానుభూతి రాజకీయం కోసం ప్రయత్నించే చాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు.

### ఎప్పుడూ సానుభూతి రాజకీయాలు చేయని కేసీఆర్

రాజకీయాల్లో ఒక్కో నేతది ఒక్కో స్టైల్. సానుభూతి అస్త్రాన్ని పకడ్బందీగా వాడే నేతలు వేరుగా ఉంటారు. కానీ కేసీఆర్ మాత్రం ఉద్యమ నేత. తనపై జాలి చూపాలని ఆయన ప్రజల్ని కోరుకోరు. అలాంటి రాజకీయాలు చేయలేరు చేసినా మిస్ ఫైర్ అవుతుంది. అందుకే ఎలా స్పందించాలో అర్థం కాక ఎలా స్పందిస్తే ఏం జరుగుతుందో అని కేసీఆర్ వీలైనం మౌనం పాటిస్తున్నారని అంటున్నారు. అయితే కవిత కోసం ఆయన తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని అంటున్నారు. ఓ రకంగా చెప్పాలంటే సానుభూతి రాజకీయాలు కేసీఆర్ పొలిటికల్ డీఎన్ఏలో లేవు. అందుకే కవిత అరెస్టును న్యాయపరంగా ఎదుర్కొంటారు కానీ సానుభూతి రాజకీయాలకు వాడుకునే అవకాశాలు లేవని భావిస్తున్నారు.

### అరెస్ట్ అక్రమం అని నమ్మితే ప్రజల మద్దతు

కవితపై తెలంగాణలో అవినీతి చేశారని కేసు పెడితే అది రాజకీయం అయ్యేది. కానీ ఢిల్లీలో అవినీతి కేసులో పెట్టారు. ఇది కాస్త విచిత్రమైన కేసు. మహిళా నేత అయి ఉండి లిక్కర్ స్కాం చేయడం ఏమిటన్న ప్రశ్న చాలా వర్గాల నుంచి వస్తోంది. అయితే ఈ కేసుతో తనకు సంబంధమే లేదని కవిత చెబుతన్నారు. కానీ ఆమెకు వ్యతిరేకంగా బలమైన ఆధారాలు ఉన్నాయని నిందితులు అందరూ అప్రూవర్లుగా మారారు. వచ్చిన సొమ్ముతో కవిత ఆస్తులు కొన్నట్లుగా చెబుతున్నారు ఈ క్రమంలో కవిత అరెస్ట్ అక్రమం అని ప్రజలు నమ్మడం కష్టమన్న వాదన ఉంది. ప్రజలు నమ్మితే మాత్రం పెద్ద ఎత్తున ప్రజల మద్దతు వస్తుంది. అది లోక్ సభ ఎన్నికల్లో ఓట్ల రూపంలో కనిపిస్తుంది. కానీ దానికి చాన్స్ అతి తక్కువ అనుకోవచ్చు.

# అన్నాచెల్లెళ్లు ఇద్దరూ ఒక్కటే

సంయుక్తంగా నిర్వహించిన ప్రజాగళం సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న వైసీపీపై విమర్శలు చేశారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ రెండు సంకల్పాలు తీసుకోవాలన్న మోదీ కేంద్రంలో ఎన్డీయే సర్కారును ఏర్పాటు చేయటం, రెండోది ఏపీలోని అవినీతి ప్రభుత్వం గద్దెదించడం అని అన్నారు. ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుబడిందన్న మోదీ ఏపీ అభివృద్ధి కావాలని అనుకుంటే ఎన్డీయే కూటమికి ఓటేయాలని కోరారు. ఏపీలో జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదనీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకు కాంగ్రెస్ యత్నిస్తోందని మోదీ విమర్శించారు.

### వారు వాడుకుని వదిలేసే రకం..

బొప్పూడి సభలో కాంగ్రెస్ పార్టీపైనా మోదీ విమర్శలు గుప్పించారు. వారు వాడుకుని వదిలేస్తారని ఎద్దేవా చేశారు. ఇండియా కూటమిలో ఒకపార్టీ అంటే మరో పార్టీకి పడదని అన్నారు. ఎన్నికలకు ముందే విభేదాలు బయటపడ్డాయని.. ఎన్నికల తర్వాత పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించాలని సెటైర్లు వేశారు. ఎన్డీయే కూటమిలో భాగస్వామ్య పార్టీలను కలుపుకుని వెళ్తామన్న మోదీ కాంగ్రెస్ పార్టీ మాత్రం వాడుకుని వదిలేస్తుందని ఎద్దేవా చేశారు.

### రాముడంటే గుర్తొచ్చేది ఆయనే..

ప్రజాగళం సభలో ప్రధాని మోదీ ఎన్టీఆర్ గురించి ప్రస్తావించారు. రాముడన్నా, కృష్ణుడన్నా గుర్తొచ్చేది నందమూరి తారక రామారావేనని అన్నారు. రాముడు, కృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్నారని కొనియాడారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా వంద రూపాయల వెండి నాణెం విడుదల చేసినట్లు గుర్తు చేశారు. తెలుగువారికి కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానంతోనే టీడీపీ పుట్టినట్లు మోదీ గుర్తు చేశారు. ఇక ఐదేళ్లలో ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేసిన కృషిని మోదీ ప్రస్తావించారు. ఏపీ ఆవాస్ యోజన, జలజీవన్ మిషన్, కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్ పథకాల వలన కలిగిన లబ్ధిని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమిని ఆశీర్వదించాలని కోరారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగంలో సీఎం జగన్ మీద పెద్దగా విమర్శల జోలికి పోలేదు. జగన్ పేరును కేవలం ఒక్కసారి మాత్రమే ప్రస్తావించారు. ప్రసంగంలో ఎన్డీయే విజయాలు వివరించిన మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. ఏపీలో కాంగ్రెస్, జగన్ పార్టీ ఒకటేనని విమర్శించారు.

## ఆధారాలన్నీ ముందుపెట్టి ఆరా తీసిన ఈడీ

విచారణ చేసిన అధికారులు ఆ విచారణ మొత్తాన్ని కూడా వీడియో తీశారు. అయితే ఈ విచారణలో భాగంగా ఈడీ అధికారులు కవితపై ప్రశ్నల వర్షం కురిపించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో టెండర్ల కోసం ఆప్ ప్రభుత్వానికి ఇచ్చిన రూ.100 కోట్ల ముడుపులు ఎక్కడి నుంచి వచ్చాయి. ఆ డబ్బు ఎవరెవరు సమకూర్చారని కవితను ఈడీ ప్రశ్నించినట్లు సమాచారం. అయితే ఆ ప్రశ్నలు కూడా ఏదో గాలికి అడగకుండా రూ.100 కోట్లకు సంబంధించిన లావాదేవీలకు సంబంధించిన వివరాలు ముందు పెట్టి కవితను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. మరోవైపు ఈ లిక్కర్ స్కాం డీలింగ్‌తో సంపాదించిన రూ.192 కోట్ల రూపాయలు ఏం చేశారని ఆ డబ్బంతా ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారని ఆరా తీసినట్టు తెలుస్తోంది. ఈ ప్రశ్న అడిగినప్పుడు కూడా కవిత కొనుగోలు చేసిన ఆస్తి పత్రాలు ముందుంచి ఈడీ ప్రశ్నించినట్టు సమాచారం.అయితే ఈడీ అధికారులు సంధించిన ప్రశ్నల్లో కవిత కొన్నింటికి మాత్రమే సమాధానాలు ఇచ్చిందని మరికొన్నింటికి మౌనంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాతే కవితను ఈడీ అధికారులు ధైర్యంగా అరెస్ట్ చేశారని వాటిని ముందు పెట్టే విచారణ కొనసాగించనున్నారని తెలుస్తోంది. ఇక మిగితా రోజుల్లో ఆమె గురించి సమాచారం ఇచ్చిన, ఈ స్కాంలో భాగస్వామ్యమైన వ్యక్తులను ప్రత్యక్షంగా ముందు కూర్చోబెట్టి విచారించనున్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే తొలి రోజు కస్టడీ అనంతరం ఆరు నుంచి 7 మధ్యలో కవితను ఆమె భర్త అనిల్, కేటీఆర్, హరీష్ రావుతో పాటు న్యాయవాది కూడా ములాఖాత్ అయ్యారు. ఈ ములాఖాత్‌తో తన అరెస్టను సవాల్ చేస్తూ నేడు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని కవిత నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కవిత భర్త అనిల్ సుప్రీం కోర్టులో కంటెప్ట్ అఫిడవిట్ దాఖలు చేయనున్నారు. కాగా ఈడీ అధికారుల విచారణ తీరును ఛాలెంజ్ చేస్తూ వేసిన పిటిషనే ఇంకా తీర్పు రావాల్సి ఉండగా మరో పిటిషన్ వేయటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్

సిట్టింగ్ ఎంపీ, ఎమ్మెల్యే పార్టీలకు రాజీనామా చేశారు. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను గులాబీ అధినేత కేసీఆర్‌కు పంపించారు. రాజీనామా విషయాన్ని రంజిత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. 'ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో నేను ఆదివారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశాను. ఇన్ని రోజులు పార్టీలో నా చేవెళ్ల ప్రజలకి సేవ చేసేందుకు అవకాశాలు కల్పించిన పార్టీ అధినేత కేసీఆర్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. నా రాజీనామా ఆమోదించాలని వారికి విజ్ఞప్తి. ఇన్నాళ్లూ నాకు పార్టీలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు. అని రంజిత్ రెడ్డి ట్వీట్ చేశారు. అనంతరం కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్ మున్షీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఇరువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీగా ఉన్న రంజిత్ రెడ్డిని కాదని కాసాని జ్ఞానేశ్వర్‌ను ప్రకటించారు గులాబీ అధినేత కేసీఆర్. దాంతో ఆయన మనస్థాపం చెందినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో పార్టీ మార్పుపై రెండ్రోజుల క్రితమే హింట్ ఇచ్చారు. 'పోరాడితే పోయేదేం లేదు' అని ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. ఈ క్రమంలోనే ఆయన పార్టీ మారుతున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఆయన బీఆర్ఎస్ పార్టీకి రిజైన్ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దానం నాగేందర్ సైతం మూడ్రోజుల క్రితం సీఎం రేవంత్‌ను కలవగా ఆదివారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

# జెండాలు వేరైనా 3 పార్టీల అజెండా ఒకటే

మనకు తెలుసు. ప్రపంచంలో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. ప్రధాని మోదీ ఆశయాలతో మనమంతా ఏకం కావాలి. సరైన సమయంలో దేశానికి మోదీ లాంటి నేత ప్రధాని అయ్యారన్నారు చంద్రబాబు.

### 3 ముక్కలాటతో అమరావతిని భ్రష్టు పట్టించిన జగన్

ఏపీ సీఎం వైఎస్ జగన్ రాజధానుల మూడు ముక్కలాటతో అమరావతిని భ్రష్టు పట్టించారని టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శించారు. 2014లో మేం వచ్చాక 11 జాతీయ విద్యాసంస్థలను తెచ్చినట్లు గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి నిర్మాణం ప్రారంభించాం అన్నారు. గతంలో కేంద్రం సాయంతో పోలవరాన్ని 72 శాతం పూర్తి చేయగా.. అధికారంలోకి వచ్చిన జగన్ పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని ఎద్దేవా చేశారు. ప్రజల ఆశల్ని, ఆకాంక్షల్ని సాకారం చేసే సభ ఈ ప్రజాగళం సభ. రాబోయే ఎన్నికల్లో మీరు ఇచ్చే తీర్పు ఏపీ భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. వైసీపీ పాలనలో గత ఐదేళ్లలో విధ్వంసం జరిగింది, ప్రజల జీవితాలు నాశనం అయ్యాయి కనుక ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు మూడు పార్టీలు జత కట్టాయని కూటమి ఆవశ్యకతను చంద్రబాబు వివరించారు.

### జగన్ అధికార దాహానికి బాబాయ్ బలయ్యారు

వైసీపీ పాలనతో రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదు. పారిశ్రామిక వేత్తలు భయపడి పారిపోతున్నారు. మరికొందర్ని వైసీపీ ప్రభుత్వం తరిమేసింది. టీడీపీ, జనసేన నేతలతో పాటు తనపై సైతం అక్రమ కేసులు పెట్టి రాజకీయాలను కలుషితం చేసిన ఘనుడు వైఎస్ జగన్. ఇసుక, మైనింగ్, భూములు ఇలా అన్నింటిని దోచేశారు. సీఎం జగన్ అధికార దాహానికి ఆయన బాబాయ్ వివేకా బలయ్యారు. జగన్ ఇద్దరు చెల్లెళ్లు సైతం రోడెక్కి తన సోదరుడికి, వైసీపీకి ఓటు వేయొద్దని చెబుతున్నారు. ఈ విషయాన్ని ఏపీ ప్రజలు అర్థం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ భవనాలు తాకట్టులో ఉన్నాయి. 400o సీట్లతో దేశంలో ఎన్డీయే అధికారంలోకి వస్తుంది. రాష్ట్రం నుంచి 25 ఎంపీ సీట్లు గెలిపించే బాధ్యత మనపై ఉందని చంద్రబాబు అన్నారు.

# ఎన్నికల షెడ్యూల్‌లో మార్పు

జూన్ 2నే ఈ రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ మేరకు ఈసీ అధికారికంగా ఓ ప్రకటన చేసింది. ఈసారి ఎన్నికల్లో డబ్బు, కండబలం, తప్పుడు సమాచారం, ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణించనున్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. సోషల్ మీడియా ప్రచారంలో పార్టీలు బాధ్యతయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. విద్వేష ప్రసంగాలు, తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని సీఈసీ హెచ్చరించారు.ఆన్‌లైన్‌లో నగదు బదిలీపై గట్టి నిఘా ఉంటుందని, కుల, మత పరమైన విజ్ఞప్తులు కుదరవని తేల్చిచెప్పారు. వ్యక్తిగత జీవితం మీద విమర్శలు చేయరాదన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ, మధ్యప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్‌లలో భారీ ఎత్తున అక్రమ నగదును స్వాధీనం చేసుకున్నామని గుర్తు చేశారు. దేశంలో మొత్తం ఏడు దశల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కింలలోని అన్ని శాసనసభ స్థానాలకు, వివిధ రాష్ట్రాల్లో ఖాళీ అయిన 26 శాసనసభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. తొలివిడత పోలింగ్ ఏప్రిల్ 19న ప్రారంభమై.. జూన్ 1తో చివరి విడతతో ముగుస్తుంది. జూన్ 4న ఫలితాలు విడుదల చేస్తామని ఈసీ ప్రకటించింది.

# 'పది' పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

ముగియనున్నాయి. ఆయాతేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే సైన్స్ పరీక్షకు మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు, ఒకేషనల్ కోర్సుకు ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతాయి.మరోవైపు ఆంధ్రప్రదేశ్ లో మార్చి 18 నుంచి 30 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఆయాతేదీల్లో ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ ఏడాది పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు దాదాపు 6 లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. మార్చి 18న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1, మార్చి 19న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 20న ఇంగ్లిష్, మార్చి 22న మ్యాథమెటిక్స్, మార్చి 23న ఫిజికల్ సైన్స్, మార్చి 26న బయాలజీ, మార్చి 27న సోషల్ స్టడీస్.. మార్చి 28,30 తేదీల్లో వొకేషనల్ పరీక్షలు నిర్వహించనున్నారు.

టెన్త్ పరీక్షలకు 7, 25,620 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 6,23,092.. గతేడాది ఫెయిలై రీ ఎన్‌రోల్ అయిన విద్యార్థులు 1,02,528. రాష్ట్ర వ్యాప్తంగా 3473 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 8.45 గంటల నుంచి పరీక్షా కేంద్రాల లోపలికి విద్యార్థులకు అనుమతిస్తారు. లీకేజీ ఆరోపణలు రాకుండా విద్యా శాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఇన్విజలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు సైతం పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకురాకుండా నిషేధించారు. సమస్యాత్మకమైన 130 పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. టెక్నాలజీ సాయంతో లీకేజ్‌కి చెక్ పెట్టేవిధంగా.. ప్రతీ ప్రశ్నా పత్రానికి ప్రత్యేకంగా యూనిక్ కోడ్ నంబర్ కేటాయించారు. యూనిక్ కోడ్ ద్వారా ఏ సెంటర్ నుంచి ఎవరు పేపర్ లీక్ చేశారో తెలుసుకునే అవకాశం ఉంటుంది.

# ఆ గంజాయి మొక్కల్ని పీకే పనిలో ఉన్నా

నీ ఇంటిపేరు తన్నీరు ఉన్నంత మాత్రాన నువ్వు పన్నీరు కాలేవు. ఈ తెలివి తేటలు మానాలి. అందుకే ఈ గంజాయి మొక్కలను పీకే పనిలో ఉన్నా. ఇప్పటికే కొన్ని గంజాయి మొక్కలను పీకేశా. రోజుకు 18 గంటలు పని చేసి గంజాయి మొక్కలు లేకుండా పీకేస్తా. తన్నీరు గారూ గుర్తు పెట్టుకోండి నువ్వు కూడా ఆ కుర్చీలో ఎక్కువ సేపు ఉండవన్నారు రేవంత్ రెడ్డి.

### బీఆర్ఎస్ ప్రభుత్వంపై విచారణ పారదర్శకంగానే

మా పోటీ ఏపీ, కర్ణాటకతో కాదు. మా పోటీ ప్రపంచంతో ఉంటుంది. పెట్టుబడిదారులకు మేం సమాన అవకాశాలు కల్పిస్తాం. రాష్ట్రం వచ్చిన మొదట్లో ఏడాదికి రాష్ట్రం చెల్లించాల్సిన అప్పులు రూ.6 వేల కోట్లు ఉండేవి. ఇప్పుడు రాష్ట్రం ఏడాదికి చెల్లించాల్సిన అప్పులు ఏడాదికి రూ.64 వేల కోట్లకు చేరింది. పైగా గత ప్రభుత్వం వేల కోట్ల అక్రమాలకు పాల్పడింది. వాటిపై మేం విచారణకు ఆదేశించాం. ఆ విషయంలో మేం పారదర్శకంగా ముందుకు వెళ్తాం. రాజ్యాంగబద్ధంగా వారు కూడా తమ సమాధానం చెప్పుకొనే అవకాశం ఉండేలా విచారణ జరుగుతుంది. "నిజాం విధానాల నకలును కేసీఆర్ అమలు చేశారు. అందుకే ప్రజలు కేసీఆర్ విధానాలను వ్యతిరేకించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. వంద రోజుల ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛను అందించాం. గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకెళుతున్నాం. కేంద్ర ప్రభుత్వంతో, గవర్నర్ తో సామరస్యపూర్వక విధానాలతో ఉంటున్నాం. అందరి సహకారంతో ఒక మంచి పరిపాలన అందిస్తాం. వైబ్రాంట్ తెలంగాణనే మా లక్ష్యం. ప్రైవేట్ చేతిలో ఉన్న ధరణిని ప్రభుత్వ సంస్థకు అప్పగించాం. ధరణి పోర్టల్ ను ఫోరెన్సిక్ ఆడిట్ చేస్తే తప్ప అసలు విషయం బయటపడదు. తప్పులకు కారణమైన వారిని ఉపేక్షించేది లేదు" అని రేవంత్ రెడ్డి మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడారు.

# పొత్తుదే గెలుపు

ఈ సందర్భంగా పవన్ ప్రసంగించారు. రాష్ట్రంలో రాబోయేది కూటమి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. 'సీఎం జగన్ ఓ సారా వ్యాపారి. దేశమంతా డిజిటల్ వైపు అడుగులేస్తూ ఆన్ లైన్ ట్రాన్సాక్షన్స్ చేస్తుంటే.. రాష్ట్రంలోని మద్యం షాపుల్లో మాత్రం నగదు చలామణి చేసి దోచుకుంటున్నారు. ఇసుక తవ్వకాలతో సీఎం జగన్ బినామీలు రూ.40 వేల కోట్లు దోచేశారు. రాష్ట్రం డ్రగ్స్ కు రాజధానిగా మారింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి దిగజారిపోయింది. ఏపీకి రావాల్సిన ఎన్నో పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. 2019లో పారిశ్రామిక ప్రగతి 10.24 శాతం ఉండగా ఈ రోజు -3 శాతానికి పడిపోయిందంటేనే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.' అని పవన్ విమర్శించారు.రాష్ట్రంలో ఎన్నికల కురుక్షేత్రంలో రామరాజ్యం స్థాపన జరగబోతోందని పవన్ అన్నారు. 'అభివృద్ధి లేక అప్పులతో నలిగిపోతున్న ఏపీ ప్రజానీకానికి ప్రధాని మోదీ రాక బలాన్నిచ్చింది. ఎన్డీయే కలయిక 5 కోట్ల మంది ప్రజలకు ఆనందం.

మూడోసారి ప్రధానమంత్రి అయి హ్యాట్రిక్ కొట్టబోతున్న మోదీకి ఏపీ ప్రజల తరఫున ఘన స్వాగతం. అయోధ్యలో రామ మందిరం కట్టిన ప్రధాని మోదీకి రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసిన చిటికనవేలంత రావణాసురుడిని తీసేయడం కష్టం కాదు. వచ్చే ఎన్నికల్లో ధర్మానిదే విజయం. పొత్తుదే గెలుపు కూటమిదే అధికారం. అమరావతికి అండగా ఉంటామని చెప్పేందుకే మోదీ వచ్చారు. 2014లో తిరుపతి వెంకన్న సాక్షిగా 3 పార్టీలు పొత్తు పెట్టుకున్నాయి. 2024లోనూ మరోసారి కనకదుర్గమ్మ సాక్షిగా పొత్తు పురుడు పోసుకుంది. 2014లో వెంకటేశుని ఆశీస్సులతో ఎన్డీయే విజయం సాధించింది. ఇప్పుడు దుర్గమ్మ ఆశీస్సులతో అంతకు మించి విజయం సాధిస్తాం.' అని పేర్కొన్నారు.

# బిహార్‌లో ఎవరూ ఊహించని ఫలితాలు

## - తేజస్వి యాదవ్




రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో అనూహ్య ఫలితాలు వస్తాయని బిహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ అన్నారు. ఈ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు రాబడతామనే విశ్వాసం తమ పార్టీకి ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య మహాపోరుకు ఆర్జేడీ సంసిద్ధంగా ఉందని పేర్కొన్నారు. గత పదేండ్లలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల అలక్ష్యం వహించిందనేది ప్రజల్లో గూడుకట్టుకుందని, ఈ అసంతృప్తి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటంగా వెల్లడవుతుందని అందుకే ఆశ్చర్యకర ఫలితాలు వస్తాయని తాను చెబుతున్నానని అన్నారు. కాషాయ నేతలు ఏమైనా చెబుతారు..కానీ బిహార్‌లో ఎన్నికల ఫలితాలు ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరుస్తాయి..తమ హయాంలో 17 నెలల కాలంలో జరిగిన పనులు గత 17 ఏండ్లలో కూడా జరగలేదని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. గత పదేండ్లుగా బిహార్‌కు ప్రధాని మోదీ ఏం చేశారని ప్రశ్నించారు. బిహార్‌కు ఎలాంటి ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వలేదు..ద్రవ్యోల్బణం, రైతుల సమస్యలు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్‌తో పాటు బిహార్‌లో మొత్తం ఏడు దశల్లోనూ పోలింగ్ జరుగుతుంది.

# ఎండిన పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



సూర్యాపేట : కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క రోజు పంటలు ఎండిపోలేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూర్(ఎస్) మండల పరిధిలోని రామోజీ తండా, రామన్నగూడెం గ్రామాల్లో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ఒక్క గంట కరెంట్ పోలేదని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ వంద రోజుల పాలనలోనే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలనపై అవగాహన లేక ప్రాజెక్టుల ద్వారా నీళ్లు అందించలేకపోతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంట పొలాలకు నీరందించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# గుడ్డు కూర వండనందుకు.. సహజీవనం చేస్తున్న మహిళను హత్య చేసిన వ్యక్తి




చండీగఢ్: గుడ్డు కూర వండేందుకు నిరాకరించడంతో సహజీవనం చేస్తున్న మహిళను ఒక వ్యక్తి హత్య చేశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు. నిర్మాణంలో ఉన్న ఇంటి యజమాని ఆ మహిళ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. చివరకు పోలీసులు నిందితుడ్ని అరెస్ట్ చేశారు. బీహార్ మాధేపురా జిల్లాలోని ఔరాహి గ్రామానికి చెందిన 35 ఏళ్ల లల్లన్ యాదవ్, ఢిల్లీ శివారు ప్రాంతమైన హర్యానాలోని గురుగ్రామ్‌లో ఉంటున్నాడు. చెత్త ఏరుకునే 32 ఏళ్ల అంజలి అతడికి పరిచయమైంది. దీంతో వారిద్దరూ కలిసి సహజీవనం చేస్తున్నారు. కూలీ పనులు చేసుకుని జీవిస్తున్నారు.కాగా, చౌమా గ్రామంలో ఇంటిని నిర్మిస్తున్న వ్యక్తి మార్చి 10న గురుగ్రామ్ బస్టాండ్ వద్ద ఉన్న లల్లన్ యాదవ్, అంజలిని పనుల కోసం తీసుకొచ్చాడు. రెండు రోజులుగా వారు నిర్మాణ స్థలం వద్ద ఉన్నారు. అయితే గుడ్డు కూర వండనందుకు ఆగ్రహించిన యాదవ్ సుత్తితో కొట్టి, బెల్టుతో మెడ బిగించి అంజలిని హత్య చేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి పారిపోయాడు. మరోవైపు నిర్మాణంలో ఉన్న ఇంటి యజమాని, అంజలి మృతదేహాన్ని బుధవారం గుర్తించాడు. దీని గురించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో లల్లన్ యాదవ్‌ను అరెస్ట్ చేశారు. అతడ్ని ప్రశ్నించగా అంజలిని తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. ఆరేళ్ల కిందట పాము కాటు వల్ల తన భార్య చనిపోయినట్లు చెప్పాడు. ఏడు నెలల కిందట పరిచయమైన అంజలితో కలిసి సహజీవనం చేస్తున్నట్లు వెల్లడించాడు.

# భీమారం గోదాంలో దొంగతనం.. 40 క్వింటాళ్ల ధాన్యం ఎత్తుకెళ్లిన దుండగులు



భీమారం, : మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని గోదాంలో ధాన్యం దొంగతనం జరిగింది. హాజీపూర్ మండల కేంద్రంలోని దుర్గ ఇండస్ట్రీకి చెందిన 2022-23 సీజన్‌కు సంబంధించిన వడ్లను సంచుల్లో నింపి ఇక్కడి గోదాంలో నిల్వ ఉంచారు. శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో గోదాం తాళాలు పగలగొట్టిన గుర్తు తెలియని దుండగులు 40 క్వింటాళ్లు ఎత్తుకెళ్లారు.అదే సమయంలో స్థానికులు అటువైపుగా రావడంతో 52 సంచులను వదిలి పరారయ్యారు. ఆపై స్థానికులు దుర్గ ఇండస్ట్రీ యాజమాని దర్శనాల రమేశ్‌కు సమాచారం అందించారు. ఈ మేరకు ఆయన ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, గుర్తు తెలియని దొంగలు టాటాఏస్ వాహనంతో వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎన్ని మొక్కలు నాటినా..
## మనలో మార్పు రానంత వరకు
# ప్రకృతికి ప్రమాదం తప్పనట్టే



బాలీవుడ్ నటి దియా మీర్జా ప్రకృతి ప్రేమికురాలు. పర్యావరణ పరిరక్షణకు తనవంతుగా పాటుపడుతూ ఉంటుంది. ఇటీవల నైరోబీలో జరిగిన ఐక్యరాజ్యసమితి పర్యావరణ సదస్సుకు ఆమె హాజరైంది. 'ఈ సదస్సులో పేరెన్నికగన్న పర్యావరణవేత్తలను కలుసుకునే అవకాశం వచ్చింది. మనిషి చేస్తున్న తప్పిదాలు పర్యావరణానికి ఎంత హాని తలపెడుతున్నాయో అర్థమైంది. యునైటెడ్ నేషన్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా 2032 కల్లా ప్రపంచవ్యాప్తంగా 500 మిలియన్ మొక్కలు నాటాలన్న ఆ సదస్సు నిర్ణయం కొంత ఊరటనిచ్చింది. ఎన్ని మొక్కలు నాటినా.. మనలో మార్పు రానంత వరకు ప్రకృతికి ప్రమాదం తప్పనట్టే! మా అబ్బాయి చదివే క్లాసులో దాదాపు 90 శాతం మంది పిల్లలు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్నారు. పర్యావరణ కాలుష్యమే ఇందుకు కారణం. మన అవసరాల కోసం భవిష్యత్ తరాల బతుకును పణంగా పెడుతున్నాం. ముందుతరాలు మనల్ని తిట్టుకోవద్దంటే.. ఇప్పటికైనా మేల్కోవాలి. పర్యావరణాన్ని పరిరక్షించేలా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి. క్షేత్రస్థాయిలో వాటిని పక్కాగా అమలు చేయాలి. కాలుష్యాన్ని నియంత్రించాలి.

ప్రకృతి వనరులను ధ్వంసం చేసేవారిని కఠినంగా శిక్షించాలి. అప్పుడే ప్రకృతి పదిలంగా ఉంటుంది. ముందు తరాల మనుగడ సాధ్యమవుతుంది' అని పేర్కొన్నది దియా.

# 'కీడాకోలా' వివాదంపై తొలిసారిగా స్పందించిన దర్శకుడు తరుణ్ భాస్కర్

టాలీవుడ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ దాస్యం తెరకెక్కించిన 'కీడా కోలా' సినిమా వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. లెజెండరీ సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం కొడుకు ఎస్పీ చరణ్ కీడా కోలా టీమ్‌కు లీగల్ నోటీసులు పంపాడు. తన తండ్రి (ఎస్పీ బాలసుబ్రమణ్యం) వాయిస్‌ను ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాయంతో రీ క్రియేట్ చేసి కీడా కోలా సినిమాలో వాడుకున్నందుకు 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు. అయితే ఈ కాంట్రవర్సీపై తరుణ్ భాస్కర్ తాజాగా స్పందించారు. కమ్యూనికేషన్ ఇష్యూ వల్లనే ఇదంతా జరిగిందని చెప్పారు. మాకు, ఎస్పీ చరణ్ సార్‌కు మధ్య కొంచెం కమ్యూనికేషన్ గ్యాప్ వచ్చింది. అది మా సైడ్ నుంచి.. చరణ్ సార్ సైడ్ నుంచి కూడా జరిగింది. ఎవరైనా సరే ఏదైనా కొత్తగా చేయాలని అనుకుంటారు. అంతే కాకుండా మన సినీ దిగ్గజాలను గౌరవించాల్సిన అవసరం కూడా ఉంది. అంతకు మించి ఏం లేదు. ఎవరినీ అగౌరవపరచాలనే ఉద్దేశం ఏం ఉండదు. మీరు కూడా చూస్తున్నారు.. నేను చేసేది చిన్న సినిమాలు. పెద్ద స్టార్స్‌తో ఏదో కమర్షియల్ గా చెయ్యాలని నేను అనుకోను. నాకు కమర్షియల్ మెంటాలిటీ లేదు. మా వరకు ఏదైనా కొత్తగా చేయాలనే ప్రయత్నం చేశాం అని తరుణ్ భాస్కర్ తెలిపాడు.

### ఇంతకి ఏం జరిగింది?

పెళ్లి చూపులు ఫేమ్ తరుణ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంతో వచ్చిన చిత్రం 'కీడా కోలా' బ్రహ్మానందం, చైతన్య రావు, రాగ్ మయూర్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించారు. సరికొత్త క్రైమ్ కామెడీ కథాంశంతో తెరకెక్కిన ఈ మూవీ దగ్గుబాటి రానా సమర్పణలో నవంబర్ 03న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది. అయితే ఈ సినిమాలోని ఒక సన్నివేశంలో ఎస్పీ బాలు గొంతుని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాడించారు. ఇక అనుమతి లేకుండా SPB వాయిస్ వాడుకున్నందుకు గాను 'కీడా కోలా' చిత్ర నిర్మాతతో పాటు సంగీత దర్శకుడు వివేక్ సాగర్‌లకు ఎస్పీ చరణ్ నోటీసులు పంపారు.



## ప్రేమ సమస్యల్ని పరిష్కరించే లవ్‌గురు



'95శాతం మందికి లవ్‌ప్రాబ్లమ్స్ ఉంటాయి. ముఖ్యంగా అబ్బాయిలకు. ఈ 'లవ్ గురు' సినిమా చూస్తే అమ్మాయిలను ఎలా హ్యాండిల్ చేయాలో అబ్బాయిలకు తెలుస్తుంది. నేను లవ్ గురులా సలహాలిస్తా.' అంటున్నారు విజయ్ ఆంటోనీ. ఆయన హీరోగా నటించి, నిర్మించిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'లవ్ గురు'. మృణాళిని రవి కథానాయిక. వినాయక్ వైద్యనాథన్ దర్శకుడు. రంజాన్ కానుకగా ఏప్రిల్ 11న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో విజయ్ ఆంటోనీ మాట్లాడారు. ' ఇందులో నేను కూడా లీల అనే అమ్మాయితో సమస్యలను ఎదుర్కొంటాను. వాటి నుంచి ఎలా బయటపడ్డానన్నది ఫన్నీగా ఉంటుంది. స్క్రిప్ట్ ఈ సినిమాకు ప్రధాన బలం. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 600 థియేటర్లలో విడుదల చేస్తున్నాం.' అని చెప్పారు విజయ్ ఆంటోనీ. 'బిచ్చగాడు'లా 'లవ్‌గురు' కూడా విజయ్ ఆంటోనీ కెరీర్‌లో నిలిచిపోయే సినిమా అవుతుందని దర్శకుడు నమ్మకం వ్యక్తం చేశారు. ఇందులో లీల అనే పాత్ర చేశానని, ఈ పాత్ర కోసం ట్రైనింగ్ కూడా తీసుకున్నానని, ఈ సినిమా తర్వాత విజయ్ ఇమేజ్ మారుతుందని, సంగీతం, సినిమాటోగ్రఫీ హైలైట్‌గా నిలుస్తాయని హీరోయిన్ మృణాళిని రవి తెలిపారు. ఇంకా రచయిత భాష్యశ్రీ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: ఫరుక్ జె.భాష, సంగీతం: భరత్ ధనశేఖర్,



# అమ్మే.. నా ధైర్యం

బాలీవుడ్ నటి సారా అలీఖాన్ కెరీర్‌లో ఒక్కో అడుగూ జాగ్రత్తగా వేస్తూ ముందుకు వెళ్తున్నది. ఆమె నటించిన 'మర్డర్ ముబారక్' సినిమా ఓటీటీలో మంచి హిట్ సాధించింది. తాజాగా ఆమె 'యే వతన్ మేరే వతన్' చిత్రంలో నటిస్తున్నది. నటుడు సైఫ్ అలీఖాన్, అమృతా సింగ్ ముద్దుల కూతురు సారా బాల్యం ఆడిందే ఆటగా ఏం సాగలేదు. సైఫ్, అమృత విడిపోవడంతో ఆమె తల్లి దగ్గరే ఎక్కువగా పెరిగింది. 'నా ధైర్యం మా అమ్మే! సింగిల్ మదర్‌కు ఎన్నో సవాళ్లు ఉంటాయి. వాటిని అమ్మ అధిగమించి, నన్ను పెంచిన తీరు అబ్బురమనిపిస్తుంటుంది. అమ్మ పెంపకంలో నేను ఇండిపెండెంట్‌గా పెరిగాను. మన కోసం ఎవరో వచ్చి, ఏదో చేస్తారని అనుకోవద్దని చిన్నప్పుడే అర్థమైంది. నా ధైర్యానికి కారణం అమ్మే!' అని చెప్పుకొచ్చింది సారా. పరిస్థితులకు తగ్గట్టుగా ఉండగలగడం చెప్పినంత తేలిక కాదంటుందామె. 'చాలాసార్లు మనం అనుకున్నట్టుగా ఏదీ జరగకపోవచ్చు. అలాంటప్పుడు చాలా కోపం, చిరాకు కలుగుతాయి. కానీ, ఒక సమస్యను మనం చూసే కోణాన్ని బట్టి దాని పరిష్కారం ఉంటుంది. ఆ పరిస్థితులను అర్థం చేసుకునే శక్తియుక్తులు అమ్మ దగ్గరే నేర్చుకున్నాను' అంటుంది సారా అలీఖాన్.





## ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసిన హనుమాన్..
### - స్ట్రీమింగ్ ఎక్కడంటే.?

టాలీవుడ్ రీసెంట్ బ్లాక్ బస్టర్ హనుమాన్ ఎట్టకేలకు ఓటీటీలోకి వచ్చేసింది. స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో తేజ సజ్జా కథా నాయకుడిగా నటించాడు. జనవరి 12న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇప్పటివరకు సుమారు రూ.300 కోట్లకు పైగా వసూళ్ళను రాబట్టింది. అయితే థియేటర్‌లో విడుదలై రెండు నెలలకు పైగా అయిన ఇప్పటివరకు ఓటీటీలోకి రాలేదు. ఇక ఎప్పుడు ఓటీటీలోకి వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అని ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు తీపి కబురు అందిస్తూ.. తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది.ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ తదితర భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. ఈ విషయాన్ని దర్శకుడు ప్రశాంత్ వర్మ ఎక్స్ వేదికగా ప్రకటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అది అంజనాద్రి అనే ఊహ ప్రాంతం. ఆ వూర్లో హనుమంతు (తేజాసజ్జా) ఒక మామూలు కుర్రాడు. చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ సరదాగా కాలం గడిపేస్తుంటాడు. అనుకోని సంఘటనతో హనుమంతుకి కొన్ని అతీత శక్తులు వస్తాయి. ఆ శక్తుల గురించి తెలుసుకున్న మైఖేల్ (వినయ్‌రాయ్) అంజనాద్రి వస్తాడు. హనుమంతు వద్ద శక్తులని తన వశం చేసుకొని ప్రపంచంలోనే అత్యంత శక్తివంతుడు కావాలనుకుంటాడు. మరా ఆ శక్తిని వశం చేసుకోవడానికి మైఖెల్ ఏం చేశాడు? మైఖేల్ వలన అంజనాద్రికి ఎలాంటి ముప్పు వాటిల్లింది ? హనుమంతు మైఖేల్ ని ఎలా అడ్డురుకున్నాడు ? అనేది తెరపై చూడాలి.

ఇక ఈ సినిమాకు సీక్వెల్‌గా జై హనుమాన్ సినిమా వస్తున్న విషయం తెలిసిందే. 'రాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏమిటి?' అన్న స్టోరీతో హనుమాన్' సీక్వెల్ రాబోతుండగా.. ఈ సినిమాలో హనుమంతుడిగా కనిపించబోయేది ఎవరంటూ అభిమానులతో పాటు మూవీ లవర్స్ ఎదురుచూస్తున్నారు. ఇక ఈ సినిమా 2025లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# చంపిందెవరు?
## మెర్రీ క్రిస్మస్




**నెట్‌ఫ్లిక్స్: మార్చి 8**
**తారాగణం: విజయ్ సేతుపతి, కత్రినా కైఫ్, రాధికా ఆప్టే తదితరులు**
**దర్శకత్వం: శ్రీరామ్ రాఘవన్**

తమిళ నటుడు విజయ్ సేతుపతికి తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. 'విక్రమ్', 'జవాన్' చిత్రాలతో హిందీలోనూ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించాడు. సేతుపతి బాలీవుడ్ నటి కత్రినాకైఫ్‌తో జోడీ కట్టాడంటే మంచి అంచనాలే ఉంటాయి. వీరిద్దరి కాంబోలో సంక్రాంతికి తమిళం, హిందీ భాషల్లో విడుదలైన సినిమా 'మెర్రీ క్రిస్మస్'. బాక్సాఫీస్ దగ్గర ఓ మోస్తరు టాక్ తెచ్చుకున్న ఈ సినిమా ఓటీటీలో మంచి స్ట్రీమింగ్ సొంతం చేసుకుంటున్నది. తమిళం, హిందీతోపాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా ఉంది. ఇక కథలోకి వెళ్తే.. ఆల్బర్ట్ (విజయ్ సేతుపతి) ఓ హత్య కేసులో ఏడేండ్లు జైలుశిక్ష అనుభవిస్తాడు. సత్ప్రవర్తన కారణంగా ముందుగానే విడుదల అవుతాడు.జైలు నుంచి ముంబయి నగరానికి వస్తాడు. నగరమంతా క్రిస్మస్ సందడి నెలకొని ఉంటుంది. ఇంట్లో ఒంటరిగా ఉంటే తోచక ఓ హొటల్‌కు వెళ్తాడు ఆల్బర్ట్. అక్కడ అతనికి మరియా (క్రతినాకైఫ్) పరిచయం అవుతుంది. భర్త జెరోమీతో ఆమెకు విభేదాలు ఉంటాయి. తన కూతురి విషయంలో భర్త తీరు నచ్చదు.

ఒంటరిగా ఫీలవుతున్న మరియాకు తొలిపరిచయంలోనే ఆల్బర్ట్‌పై ఇష్టం కలుగుతుంది. తనతో డేట్‌కు రావాల్సిందిగా అతణ్ని ఇంటికి ఆహ్వానిస్తుంది. కూతుర్ని పడుకోబెట్టి ఇద్దరూ బయటికి వెళ్తారు. మళ్లీ ఇంటికి వచ్చేసరికి మరియా భర్త జెరోమీని ఎవరో షూట్ చేసి చంపేస్తారు.మరియా పోలీసులకు ఫోన్ చేయాలని అనుకుంటుంది. కానీ, ఆల్బర్ట్ ఆమెకు తన గతం చెబుతాడు. తనతో ఆమెను చూస్తే పోలీసులు అనుమానిస్తారనీ, అది ఆమెకే ప్రమాదమనీ చెబుతాడు. ఆల్బర్ట్‌ను ఇంటినుంచి వెళ్లిపోమంటుంది మరియా. తర్వాత రోనీ అనే మరో వ్యక్తిని మరియా ఇంటికి తీసుకొస్తుంది. ఇంతకీ మరియా ఇంట్లో ఏం జరిగింది? జెరోమీది హత్యా, ఆత్మహత్యా? ఆల్బర్ట్ గతం ఏమిటి? రోజీని (రాధికా ఆప్టే) ఎందుకు చంపాడు? మరియా కోసం ఆల్బర్ట్ ఏం చేశాడన్నది మిగిలిన కథ.

## మెగాఫోన్ పట్టనున్న
# కోలీవుడ్ హీరో విశాల్



తమిళ హీరో విశాల్ అనగానే ప్రేక్షకులకు ముందుగా గుర్తుకొచ్చేది యాక్షన్ చిత్రాలే. కోలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సంపాదించుకున్నాడు. ఇక విశాల్ నుంచి రాబోతున్న తదుపరి పూర్తి యాక్షన్ చిత్రం 'రత్నం'. హరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్, స్టోన్ బెంచ్ ఫిల్మ్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించాయి. కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అయితే ఈ సినిమా అనంతరం దర్శకత్వ బాధ్యతలు చేపట్టనున్నాడు విశాల్. కోలీవుడ్ దర్శకుడు మిస్కిన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'డిటెక్టివ్'. ఈ సినిమా తమిళంతో పాటు తెలుగులో మంచి హిట్ అందుకుంది. అయితే ఈ చిత్రానికి సీక్వెల్ రానుండగా.. 'డిటెక్టివ్ 2' దర్శకుడిగా మారారు విశాల్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ప్రత్యేక పోస్ట్ పెట్టాడు. 25 ఏండ్ల తర్వాత ఎట్టకేలకు నేను అనుకున్న ప్రయాణం మొదలైంది. నా కల, నా ఆకాంక్ష, నా మొదటి ఆలోచన ఎట్టకేలకు నా జీవితంలో నిజం కాబోతోంది. అవును, నా కెరీర్‌లో అత్యంత సవాలుతో కూడిన కొత్త బాధ్యతను తీసుకోబోతున్నా. దర్శకుడిగా పరిచయమవడం అన్నది నా కెరీర్‌లో అత్యంత సవాల్‌తో కూడుకున్నది. నా డైరెక్షన్‌లో వస్తున్నా తొలి చిత్రం చతుప్పరివాలన్2 & చడిటెక్టివ్2 కోసం లండన్ బయలుదేరాం. అజర్‌బైజాన్, మాల్టాల్లో షూటింగ్ చేయబోతున్నాం. దీన్ని వర్ణించడానికి మాటలు రావడం లేదు. మనం పడిన కష్టం ఎప్పుడూ వృథా కాదు అంటూ నా తండ్రి జీకే రెడ్డి, యాక్షన్ కింగ్ అర్జున్ సర్ చెప్పిన మాటలు ఎప్పుడూ మర్చిపోను. ఏది ఏమైనా, ఫలితం ఎలా వచ్చిన కలలు కనడం, వాటిని నిజం చేసుకోవడానికి ప్రయత్నించడం మానొద్దు. నటుడిగా నాకు ఈ గుర్తింపు ఇచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదాలు. నా కల ఇంత త్వరగా సాకారం కావడానికి కారణమైన మిస్కిన్ సర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు. అంటూ విశాల్ ట్వీట్ చేశారు.

# తెలంగాణలో ఏం జరుగుతోంది.?

**- మోదీ హైదరాబాద్ లో కాలుపెడితే కవిత అరెస్ట్ - నాగర్ కర్నూల్ లో సభ పెడితే ఆర్ఎస్పీ రిజైన్**







**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఏం జరుగుతోంది అందులో బీఆర్ఎస్ - బీజేపీ మధ్య ఏం జరుగుతోంది.? శుక్రవారం ప్రధాని మోదీ హైదరాబాద్ లో కాలు పెట్టగానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో మోదీ సభ నిర్వహిస్తే, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచే కాక ఏకంగా పార్టీ సభ్యత్వానికి రిజైన్ చేశారు. ఈ రెండు పరిణామాలకు కారణం బీజేపీయేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతే కాకుండా అటు బీఆర్ఎస్ నేతలు కవిత అరెస్టుకు కారణం బీజేపీనే అని ఆరోపిస్తుంటే, బీఆర్ఎస్ - బీఎస్పీ పొత్తును విచ్ఛిన్నం చేసే కుట్రకు బీజేపీ తెర లేపిందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటన విడుదల చేయడం గమనార్హం.

### బీఎస్పీ -బీఆర్ఎస్ పొత్తు విచ్ఛిన్నానికి
## బీజేపీకి ఏం సంబంధం ఉందా.?

బీఆర్ఎస్ - బీఎస్పీ పొత్తు వల్ల గులాబీ మళ్లీ వికసించకుండా ఉండేందుకే ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవద్దని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పై బీఎస్పీ అధినేత్రి నుంచే ఒత్తిడి వచ్చినట్లు సమాచారం. పొత్తు ప్రకటన వెలువడిన వెంటనే కేసీఆర్ బీఎస్పీకి హైదరాబాద్, నాగర కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో

పోటీ చేసేలా, మిగతా స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తారని గులాబీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఈ క్రమంలో కమలం పార్టీనే తమ అధినేత్రిపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రంలో బీఆర్ఎస్ తో కలసి వెళ్లకుండా అడ్డుకుంటున్నట్లు చెబుతూ ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ పార్టీకి రాజీనామా చేశారు. ఈ పరిణామం కూడా సరిగ్గా బీఆర్ఎస్, బీఎస్పీకి కేటాయించిన నాగర్ కర్నూల్ నియోజక వర్గంలో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగానే జరగడం మరో విశేషం.

### బీజేపీ ప్లాన్ స్టార్ట్ అయిందా.?

ఈ రెండు పరిణామాలు చూస్తుంటే తెలంగాణలో బీజేపీ దూకుడుగా ముందుకు సాగుతున్నట్లు అర్థమవుతోంది. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా సీబీఐ, ఐటీ, ఈడీ వంటి సంస్థలను తమ ప్రత్యర్థి పార్టీల మీదకు ఉసిగొల్పడం సర్వసాధారణమేనని దేశ రాజకీయ చరిత్ర చెబుతోంది. లిక్కర్ కుంభ కోణంలో మనీ లాండరింగ్ కేసులో ఇప్పటికే ఈడీ విచారణ జరిపింది. అయితే కవిత అరెస్టు విషయంలో ఇప్పటి దాకా సంయమనం పాటించిన కేంద్ర దర్యాప్తు సంస్థలు శాసనసభ ఎన్నికలు ముగిసిన తర్వాత అరెస్టుకు రంగం సిద్ధం చేశాయి. అయితే ఎలాంటి దర్యాప్తు జరపవద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినందునే తాము అరెస్టు చేసినట్లు ఈడీ వర్గాలు చెబుతున్నప్పటికీ, ఢిల్లీ పెద్దల నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతే కవిత అరెస్టు జరిగినట్లు రాజకీయ వర్గాల్లో ప్రముఖంగా వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికార పీఠం కోల్పోవడం, పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకతను కాంగ్రెస్ క్యాష్ చేసుకొని అధికార పీఠం దక్కించుకోవడం, సీఎంగా రేవంత్ రెడ్డి పాలనలోనూ, రాజకీయంగా దూకుడుగా వెళ్తుండడంతో బీజేపీ కూడా అదే దూకుడుగా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పై ప్రజలకున్న వ్యతిరేకతను అంచనా వేయడంలో కమలం పార్టీ విఫలమయినట్లు, అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో దూకుడుగా వెళ్లలేదని ఆ పార్టీ వర్గాలే చెబుతున్నాయి. గత వంద రోజుల్లో జరిగిన పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలన్నది ఢిల్లీ పెద్దల ఆకాంక్షగా కమలం నేతలు చెబుతున్నారు. ఆ కార్యాచరణలో భాగంగానే కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్లు బీజేపీ - బీఆర్ఎస్ ల మధ్య ఎలాంటి బంధం లేదని రుజువు చేసుకునే ప్రయత్నమే కవిత అరెస్టు అన్నది రాజకీయ వర్గాల నుంచి వినవస్తోన్న మాట.

### కవిత అరెస్టు బీజేపీకి లాభిస్తుందా.?

కవిత అరెస్టు గాని, బీఎస్పీతో పొత్తు విచ్ఛిన్నం కాని ఈ రెండు పరిణామాలు బీజేపీకే లాభిస్తాయన్నది రాజకీయ విశ్లేషకుల మాట.

బీఆర్ఎస్ పై ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అదే వ్యతిరేకతను తాము ఉపయోగించుకొని తెలంగాణలో ప్రత్నామ్నాయ శక్తిగా ఎదగాలన్నది కమలనాథుల ఆలోచనగా చెబుతున్నారు. బీఆర్ఎస్ ను ఖతం చేస్తే అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ పార్టీలే మనుగడలో ఉంటాయి. అందుకోసం ఇప్పటి వరకు బీజేపీ- బీఆర్ఎస్ ల మధ్య దోస్తీ ఉందన్న ప్రచారానికి అడ్డుకట్ట వేయాలి. అలా వేయాలంటే కవిత అరెస్టు ద్వారా తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవచ్చన్నది బీజేపీ నేతల వ్యూహంగా పరిశీలకులు చెబుతున్నారు.

ఇక బీఆర్ఎస్ ఏ మాత్రం బలపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అంటే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల మద్దతు ఉంటే బీఎస్పీ లాంటి పార్టీతో జట్టుకట్టడం కూడా ముఖ్యమని అందుకే ఢిల్లీ నుంచే ఈ పొత్తు విచ్ఛిన్నం చేసే ప్లాన్ సాగినట్లుందని అందుకే ఆర్ఎస్పీ రాజీనామా అని చెబుతున్నారు.

### ఇది ప్రధాని మోదీ- సీఎం రేవంత్ ల మీటింగ్ ప్లానా.?

అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రధాని మోదీ- సీఎం రేవంత్ రెడ్డిల మొదటి సమావేశంలోనే ఈ ప్లాన్ కు బీజం పడిందా అంటే అవుననే రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఆ సమావేశంలోనే రెండు జాతీయ పార్టీలు తప్ప ప్రాంతీయ పార్టీలు ఉండటం సరి కాదన్న భావనలో ఇప్పటికే ఉన్న ప్రధాని మోదీతో ఆ సమావేశంలో అదే అభిప్రాయం రేవంత్ వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. ఆ క్రమంలోనే బీఆర్ఎస్ ను ఖాళీ చేసే ప్రక్రియ స్టార్ అయిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్కరిగా చేర్చుకుంటున్నాయని విశ్లేషిస్తున్నారు. రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీలు కూడా బీఆర్ఎస్ ను ఖాళీ చేసే వ్యూహంలో ఉన్నట్లు తెలుస్తోందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ రెండు పరిణామాలు చూడవచ్చని చెబుతున్నారు. అయితే రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని కాపాడుకోవడం కేసీఆర్ కు తలకు మించిన పనే అవుతుంది. ఇప్పటికే ఒక్కక్కరుగా నేతలు కాంగ్రెస్, బీజేపీల చెంత చెరుతున్నారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో తాము ఆశించే స్థాయిలో సీట్లు రాకపోతే రానున్న ఐదేళ్ల పాటు పార్టీ మనుగడ అత్యంత ప్రమాదకర పరిస్థితిలో పడటం ఖాయమని గులాబీ నేతలే తమ అంతర్గత సంభాషణల్లో చెబుతున్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ పాత్ర ఎలా ఉండనుంది కేసీఆర్ ఏం చేయనున్నారు అన్నది మాత్రం మనం వేచి చూడాల్సిందే.

# రేవంత్ నోరు, ఒళ్ళు దగ్గర పెట్టుకో

**- సీఎంకు ఈటల వార్నింగ్**
**- వ్యాపారాస్తులను బ్లాక్ మెయిల్ చేస్తున్నావు**
**- ప్రతి అంశాన్ని ప్రజలు రికార్డ్ చేసుకుంటున్నారు**
**- కెసిఆర్ కు పట్టిన గతే నీకు పడుతుంది**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డే అందరికీ వార్నింగులు ఇస్తూ ఛాలెంజ్‌లు విసరటం చూస్తుంటాం కానీ ఏకంగా రేవంత్ రెడ్డికే, అది కూడా సీఎం పదవిలో ఉండగా మాస్ వార్నింగ్ ఇచ్చారు మాజీ ఎమ్మెల్యే, మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్. రేవంత్ రెడ్డి ఖబడ్దార్ నోరు, ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడు అంటూ వార్నింగ్ ఇచ్చారు. వ్యాపారస్తులను బ్లాక్ మెయిల్ చేసి నువ్వు చేస్తున్న వసూళ్ల చిట్టా రికార్డ్ అవుతుందన్నారు. నడిమంత్రపు సిరిలాగా ముఖ్యమంత్రి పదవి వచ్చిన రేవంత్ రెడ్డి రెండు నాల్కలధోరణితో మాట్లాడుతున్నారని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమకు పెద్దన్న అని ఆయన ఆశీర్వాదం ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు. ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న కొంపల్లి, అల్వాల్ ఫ్లై ఓవర్ కోసం 175 ఎకరాల రక్షణ రంగ భూమిని మోదీ కేటాయించారని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ అదే నోటితో ప్రధానిని తిడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కూడా అలానే మాట్లాడారని గుర్తు చేసిన ఈటల ఆయనకు పట్టిన గతే రేవంత్ రెడ్డికి కూడా పడుతుందంటూ హెచ్చరించారు. నోరు, ఒళ్లు దగ్గర పెట్టుకోని జాగ్రత్తగా మాట్లాడాలని రేవంత్ రెడ్డికి ఈటల రాజేందర్ హితవు పలికారు. అధికారం ఉందని ఏది పడితే అది మాట్లాడితే సహించడానికి ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ చేశారని విమర్శించిన రేవంత్ రెడ్డి కూడా తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు తెలుస్తోందన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. పిల్లి కళ్లు మూసుకొని పాలుతాగినట్టు రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఈటల రాజేందర్ ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీకి ఫండ్స్ పంపించడానికి ఇక్కడ ఉన్న వ్యాపారస్తులను ఎంత వేధిస్తున్నది, ఎంత బ్లాక్ మెయిల్ చేస్తున్నది రికార్డ్ అవుతుందన్నారు. “ఒక్క రాష్ట్రంలో ఉండి నేనే అన్నీ అనుకుంటున్నావని, నిన్ను వీక్షించే వారు కూడా ఉన్నారు అని మర్చిపోకు.” అంటూ రేవంత్ రెడ్డికి వార్నింగ్ ఇచ్చారు. మల్కాజ్‌గిరిలో ఎవరు వచ్చినా ఎన్ని డబ్బులు ఖర్చుపెట్టినా గెలిచేది బీజేపీనే అని ఈటల రాజేందర్ దీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భజన బృందాలు

### నిబద్ధత ఉన్న కార్యకర్తలు బేజారు

జగిత్యాల(ప్రశ్న న్యూస్) జగిత్యాల నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న అనేక మంది భజన బృందం సభ్యులు ప్రజలతో ఎలాంటి అనుబంధం లేని ఓట్లు తెచ్చే స్థితిలో లేని వారు ఇటీవల కాంగ్రెస్ పార్టీలోకి రావడం న అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్సీ వెంట ఉన్న కార్యకర్తలకు బేజారు తెప్పిస్తుంది.

### అధికారం ఎక్కడ ఉంటే అక్కడే ఉంటారు..

గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాలు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దేవుడు, ధీరుడు,వీరుడు శూరుడు అని పొగిడిన వాళ్ళే మరల కాంగ్రెస్ పార్టీలో చేరి అదే భజన ఎమ్మెల్సీ కి చేస్తున్నారు.అలాగే ఎమ్మెల్సీ ని పొగుడుతున్నారు,వీరి హడావిడి అంత ఇంతా ఉండదు, ఊరిని, పట్టణంలోని వార్డులను వాళ్లే ఉద్ధరిస్తున్నట్లు పోజులు ఇస్తారు , సోషల్ మీడియా లో పోస్ట్ లు పెట్టి ఏదో సాధించినట్లు విర్ర వీగుతారు ఇలాంటి వాళ్ల తీరుతో ప్రజా నాయకులైన జీవన్ రెడ్డి కి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది అని ప్రజలు గుసగుసలాడుతున్నారు.

అధికారం లేకున్నా పార్టీనే నమ్ముకున్న వాళ్లకు ప్రాధాన్యం ఇవ్వాలి..గత పది సంవత్సరాలుగా అధికారంలో లేకున్నా పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి ఎమ్మెల్సీ ప్రాధాన్యత ఇస్తున్న ఇటీవల అధికారంలోకి రాగానే మెల్లగా పార్టీలో చేరి హడా విడి చేసేవాళ్ళు ఎక్కువ కావడం వల్ల మొదటికే మోసం



వచ్చే ప్రమాదం ఉంది, మొదటి నుంచి జెండ మోసిన వారికి నామినేటెడ్, నామినేషన్ పదవుల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

### రాజకీయ నాయకులు కాదు
# వసూల్ రాజాలు

**- నాయకులమంటూ బోరింగ్ ల వద్ద అక్రమ నిర్మాణాల వద్ద వసూళ్ల దందాలు**
**- ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేయరు, అసలు పట్టించుకోరు అయిన నాయకులేనటా**



**తార్నాక (ప్రశ్న న్యూస్)** రాజకీయ నాయకులు అంటే ప్రజల సమస్యలపై పోరాటం చేయాలి, సమస్యలు తీర్చడంలో ముందుండాలి వాళ్ళను నాయకులు అంటారు. కానీ సికింద్రాబాద్ నియోజకవర్గంలో కొంతమంది నాయకుల పరిస్థితి మరోరకంగా ఉంది వీళ్లకు ప్రజల సమస్యలు పట్టవు కేవలం వసూల్ దందా నే వీళ్ళ డ్యూటీ పేరుకు స్థానిక ప్రజాప్రతినిధుల వద్ద ఉంటారు వాళ్ల పేరు చెప్పుకొని పబ్బం గడుపుతారు. కానీ వీళ్ళు చేసేదంతా చెప్పడం కష్టమే అది ఎలా అంటే చెట్ల కొమ్మలు నరికిన, రోడ్డు తవ్విన, బోరింగ్ వేసిన పొరపాటున ఒక అంతస్తు అక్రమ నిర్మాణం వేసుకున్న వీళ్ళకు మాముళ్ళు ఇవ్వాల్సిందే లేదంటే సంబంధిత కార్యాలయాల్లో ఫిర్యాదు చేసి అధికారులపై ఒత్తిడి తేవడం వీళ్ళ ప్రత్యేక డ్యూటీ ఇదే. ప్రజల సమస్యలపై ఏనాడు వీళ్ళు స్పందించరు డ్రైనేజీలు మరమ్మత్తులు చేయించరు, పారిశుద్ధ్యం పట్టించుకోరు, అసలు ప్రజల సమస్యలు అంటనే వీళ్ళకు తెలియదు వీళ్ళకు తెలిసిందళ్ళ ఒకటే వసూల్ దందా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తార్నాక డివిజన్ పరిధిలో ఈ పరిస్థితి తీవ్రమైంది డివిజన్ పరిధిలో ఎవరైనా ఒక పెంట్ హౌస్ వేయాలన్న చెట్ల కొమ్మలను నరకాలన్న, బోరింగ్ వెయ్యాలన్న భయాందోళనలకు గురవుతున్నారు. ఎందుకంటే ఇక్కడ డాన్ లకు మామూళ్లు ఇవ్వాల్సిందే లేకుంటే అధికారులతో ఒత్తిడి తీసుకొచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన పోలీసులు ఇలాంటి వసూల్ చేసే నేతల పై దృష్టి సాధించారని స్థానికులు కోరుతున్నారు.

# రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం



హైదరాబాద్ (ప్రశ్నన్యూస్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. అప్రమత్తమైన పైలెట్లు విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో విమానం టేకాఫ్ అయిన కాసేపటికే టెక్నికల్ సమస్య తలెత్తింది. విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఇదే విమానంలో రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జ్ దీపాదాస్ మున్షీ ఉన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర ముగింపు సభలో పాల్గొనేందుకు వీరంతా ముంబైకి వెళ్తున్నారు. మరమ్మతుల అనంతరం విమానం ముంబైకు బయల్దేరింది. మధ్యాహ్నం 2.30 గంటలకు హైదరాబాద్ నుంచి ముంబైకి వెళ్లే విమానంలో వీళ్లంతా టికెట్లు బుక్ చేసుకున్నారు. ఈ విమానంలో మొదటి వరుసలో ఏ2 సీట్లో రేవంత్ కూర్చున్నారు. సాంకేతిక సమస్య కారణంగా విమానం గంటన్నర ఆలస్యం అయింది.

# ఎలక్టోరల్ బాండ్లపై వెబ్ సైట్‌లో సమాచారాన్ని అప్ డేట్ చేసిన ఈసీ




న్యూఢిల్లీ (ప్రశ్నన్యూస్): ఎలక్టోరల్ బాండ్లపై తాము ఆదేశించిన మేరకు సమాచారాన్ని బహిర్గతం చేయడంలో ఎస్బీఐ విఫలమైందని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేయడం తెలిసిందే. ఎలక్టోరల్ బాండ్లపై ఎన్నికల సంఘానికి పూర్తి సమాచారం అందించాలని సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు పంపింది. ఎలక్టోరల్ బాండ్ల నెంబర్లు లేవని, దాంతో ఆ బాండ్లు ఎవరికి ఇచ్చారన్న దానిపై స్పష్టత లేదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ నేపథ్యంలో, ఎస్బీఐ ఎలక్టోరల్ బాండ్లపై తాజా సమాచారాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి అందించింది. దాంతో, ఈసీ తన వెబ్ సైట్ లో ఎలక్టోరల్ బాండ్ల డేటాను తాజాగా ఎస్బీఐ అందించిన సమాచారంతో అప్ డేట్ చేసింది. ఎస్బీఐ సీల్డ్ కవర్ లో న్యాయస్థానానికి సమర్పించిన వివరాలను కూడా వెబ్ సెట్లో పెట్టారు. ఈ మేరకు ఈసీ ఓ ప్రకటన చేసింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588